ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ఆదివారం 9 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 331 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

**ఆ క్రెడిట్ వారు తీసుకున్నా ఏం కాదు.**
మంత్రి కొండా సురేఖ షాకింగ్ కామెంట్స్



# చంద్ర గ్రహణం తొలగి ఆడబిడ్డలకు స్వేచ్ఛ..

-మహిళలకు రైస్ మిల్లులు వద్ద నిల్వకు గోదాములు కూడా
-మహిళా స్వయం సహాయక సంఘాల
-వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలే యజమానులు
-వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తీ వారికే
-మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్



**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):** రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ చెప్పారు. ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్న వడ్లను రాబోయే రోజుల్లో వారే నిల్వ చేసుకునేలా స్థలాలు ఇచ్చి, గోదాములు

# గడువులోగా స్కూళ్లు రెడీ కావాలి

-స్థల సేకరణలో వేగం పెంచాలి అనువైన భూమిని ఎంపికచేయాలి
-లేకుంటే ప్రత్యామ్నాయం చూడాల్సిందే
-యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లపై ఫోకస్ పెట్టాలి
-వీరనారి అయిలమ్మ వర్సిటీలో అన్ని సదుపాయాలు కల్పించాలి
-విద్యాశాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
-టూరిజం డెవలప్‌మెంట్‌పై అధికారులతో సమీక్ష
-పాల్గొన్న మంత్రులు, ఉన్నతాధికారులు



**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):** యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ ప్రక్రియపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టిసారించారు. తక్షణమే అనువైన స్థల సేకరణ చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ సచివాలయంలో శు క్రవారం సీఎం రేవంత్ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గంలో నిర్మించతలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపుల్లో పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా

# మగువల రక్షణే మకుటంగా.. మోడీ పాలనలో మహిళా శకం!

**గుజరాత్, మార్చి 8 (అక్షరం న్యూస్):** గత దశాబ్ద కాలంగా మహిళా భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. మహిళల నేతృత్వంలోనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని సగర్వంగా ప్రకటించారు. ఆడపిల్ల ఆలస్యమైతే ఆరా.. మగపిల్లాడైతే మౌనమా?'ఇంటికి ఆడపిల్ల ఆలస్యంగా వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తారు. కానీ, అదే అబ్బాయి ఆలస్యంగా వస్తే ఎందుకు



# పెండింగ్ ప్రాజెక్ట్ లకు నిధులివ్వండి

## కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు మంత్రుల వినతి ..

**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్?కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇవాళ మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన కేంద్రమంత్రిని శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు.



# అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ డుమ్మాపై సీతక్క ఫైర్



**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ( ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి

# మహిళలను ఎదగనిద్దాం... మహిళలను గౌరవిద్దాం




**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యాక్షన్-2025ను నిర్వహించారు. రన్ ఫర్ యాక్షన్ 2025ను మంత్రి సీతక్క జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా నుంచి పరుగు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న యువతీ యువకులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, సీపీ సీవీ ఆనంద్, అడినల్ సీపీ విక్రమ్ మాన్, అడిషనల్ సీపీ క్రైమ్స్ విశ్వ ప్రసాద్ సహా ఇతర డీసీపీలు రన్‌లో పాటిస్పేట్ చేశారు. 5కె రన్, 2కె రన్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు

# తెలంగాణలో మరో నాలుగు మెగా ప్రాజెక్టులు

వేల సంఖ్యలో ఉద్యోగాలు




# తెలంగాణ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

-ఎంపిలకు డిప్యూటీ సిఎం భట్టి పిలుపు
-అందరూ ఒకే మాట మీద ఉంటేనే కేంద్రంపై వత్తిడి తేవచ్చు
-తెలంగాణ ఎంపీలతో మల్లు భట్టి విక్రమార్క సమావేశం కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ
-హాజరైన అసదుద్దీన్ ఒవైసీ
-బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు
-కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి సమస్యలను వివరించుదామన్న భట్టి



# చంద్ర గ్రహణం తొలగి ఆడబిడ్డలకు స్వేచ్ఛ..

కట్టిస్తామని తెలిపారు. అలాగే, ఆ వడ్లను మిల్లింగ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగిస్తామని వెల్లడించారు. ఇందుకు మండలానికో రైస్ మిల్లును నిర్మించి మహిళా సంఘాలకు ఇస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క అధ్యక్షతన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్షమంది మహిళలతో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సమావేశంలో ఆయన 'ఇందిరా మహిళా శక్తి మిషన్-2025' పాలసీని ఆవిష్కరించారు. 2,82,552 మహిళా సంఘాలకు రూ.22,794 కోట్ల చెక్కును అందజేశారు. మహిళలకు 31 పెట్రోల్ బంకులు, 128 సోలార్ ప్లాంట్స్ అందించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా పథకాల కింద రూ.44.80 కోట్ల చెక్కును అందజేశారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎస‌ఆర్టీసీలో నడిపే 20 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా.. 'కోటి మందిని కోటీశ్వరులను చేద్దామా!?' అంటూ మహిళలతో నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "ఐకేపీ కేంద్రాల నుంచి వడ్లు తీసుకుంటున్న కొందరు మిల్లర్లు పంది కొక్కుల్లా వాటిని కాజేస్తున్నారు. వాటిని తిరిగి ఇవ్వడం లేదు. లెక్కలూ చెప్పడం లేదు. ఆ దొంగలను వదలం. వారికి బుద్ధి చెబుతాం. అదే సమయంలో, రైస్ మిల్లులు, గోదాములు నిర్మించేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తాం. ప్రభుత్వమే స్థలం ఇవ్వడంతోపాటు వాటి నిర్మాణాలకు అవసరమైన రుణాలూ ఇప్పిస్తుంది. తద్వారా దొంగలకు గుణపాఠం చెప్పినట్లు అవుతుంది. ఒక అన్నగా ఇది నా బాధ్యత" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం మహిళా సంఘాల నుంచి సరఫరా చేయాలని నిర్ణయించామని చెబుతూ.. అందుకు ఓ విధానాన్ని రూపొందించే బాధ్యతను సీఎసకు, సెర్ప్ సీఈవోకు అప్పగించారు.

పైశాచిక బీఆర్ఎస్ నేతలు

"ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి మనుషులు చనిపోతే బీఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారు. రోడ్డు ప్రమాదంలో ఎవరైనా చనిపోయినా.. కాలేజీ కూలినా.. పంట ఎండినా.. రేవంత్‌ను తిట్టవచ్చంటూ నన్ను తిట్టడంలో పైశాచిక ఆనందం పొందుతున్నారు. వాళ్లు ఎందుకంత పైశాచిక ఆనందం పొందుతున్నారు. పైశాచిక ఆనందంతో ఎవరూ బాగుపడిన దాఖలాల్లేవు. అది రాష్ట్రానికి మంచిది కాదు" అంటూ సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని, పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏడుపులు మాని.. రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "రాష్ట్రానికి పదేళ్లు చంద్ర గ్రహణం పట్టింది. మహిళా శక్తి ముందు చంద్ర గ్రహణం అంతరించిపోయింది. ఇవాళ రాష్ట్రంలో ఆడబిడ్డలు స్వేచ్ఛను, సమానత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని చూస్తున్నారు. చంద్ర గ్రహణం తొలగి.. ఇవాళ రాష్ట్రంలో అక్క చెల్లెమ్మలు వెలుగులు చూస్తున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన చూశారు. అప్పట్లో మహిళల పట్ల పాలకులు వివక్ష చూపారు. ఆనాడు సీఎంగా ఉన్న చంద్రశేఖర్ రావు తన మొదటి ఐదేళ్లలో ఆడబిడ్డను మంత్రివర్గంలోకి కూడా తీసుకోలేదు. కమీషన్లకు కక్కుర్తి పడి విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించే పనిని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించారు. ఇప్పుడు మా 15 నెలల పాలన చూస్తున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను ఏకీకృతం చేస్తున్నాం. ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. అందులో భాగంగానే ఆడబిడ్డలకు పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అప్పగించాం. 1.30 కోట్ల జతల విద్యార్థుల యూనిఫాంలను కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నాం. గతంలో రూ.25గా ఉన్న కుట్టుకూలిని రూ.75కు పెంచాం" అని వివరించారు. ఇందిరమ్మ పాలనలో కొండా సురేఖ, సీతక్క మంత్రులుగా పని చేస్తున్నారని, మరెంతో మందికి సముచిత స్థానం కల్పించామని రేవంత్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ శక్తి.. ఎన్టీఆర్ యుక్తి స్ఫూర్తిగా తీసుకుని ఆడబిడ్డల అభివృద్ధికి పని చేస్తానని సంకల్పం చెప్పుకొన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తేనే రాష్ట్రం ఆర్థికంగా పురోగమిస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని స్పష్టం చేశారు.

ఆర్టీసీ బస్సులకు మహిళలే యజమానులు

కేసీఆర్ బంధువులు, పెట్టుబడిదారులకే పరిమితమైన ఆర్టీసీ బస్సుల లీజులను మహిళలకు అప్పగించామని, రవాణా శాఖ ద్వారా 1000 విద్యుత్తు బస్సులను మహిళలు తిప్పేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలి విడతలో 150 బస్సులను ఆడబిడ్డలకు అప్పగిస్తున్నామని, ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులను చేస్తున్నామని వివరించారు. "అదానీ, అంబానీలు మాత్రమే నిర్వహించే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను మహిళా సంఘాల చెంతకు చేర్చాం. ఆయా సంఘాలు వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లను నిర్వహించడమే కాకుండా అవి ఉత్పత్తి చేసే విద్యుత్తును విద్యుత్తు శాఖకు అమ్మేలా చేశాం. సోలార్ విద్యుత్తు ఒప్పందాలు చేసుకున్నామంటే ఆడబిడ్డలపై మాకు ఉన్న నమ్మకమే కారణం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులు ఉన్నారని, కోటి మందిని కోటీశ్వరులను చేయాలంటే సంఘాల్లోని సభ్యుల సంఖ్యను పెంచాలని సూచించానని రేవంత్ చెప్పారు. అందుకు నిబంధనలు అడ్డు వస్తుంటే.. వాటిని కూడా సవరించామని, 15 నుంచి 65 ఏళ్ల వరకు ఉన్న వారిని సభ్యులుగా చేర్పించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కార్పొరేట్ కార్యాలయాల తరహాలో ప్రతి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఉండాలని 25 కోట్ల చొప్పున జిల్లాలకు నిధులు ఇచ్చామన్నారు.

రేవంతన్నగా బాధ్యత తీసుకుంటున్నా..

"మొదటి తరంలో ఇందిరా గాంధీని 'అమ్మా' అని పిలుచుకున్నారు. రెండో తరంలో ఎన్టీఆర్‌ను 'అన్నా' అని అన్నారు. ఇవాళ నన్ను 'రేవంతన్న' అని మీరంతా పిలుస్తున్నారు. నన్ను కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారు. అన్న అంటే ఆ కుటుంబాల బాధ్యత తీసుకోవడమే. ఇది పేగు బంధానికి అతీతమైనది. అందుకే, కుటుంబ సభ్యుడిగా ఆడబిడ్డలకు అండగా ఉంటాను. ఇవాళ ముఖ్యమంత్రిగా ఉన్నానంటే అది ఆడబిడ్డల ఆశీర్వాదమే" అని రేవంత్ అన్నారు. శిల్పారామం వద్ద కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా 150 దుకాణాలను మహిళలకు అందించామని, మహిళా సంఘాలు వారి ఉత్పత్తులను అంతర్జాతీయంగా పోటీ పడి విక్రయించాలని కోరారు. భవిష్యత్తులో సంఘాల నుంచి చేతి వృత్తుల ద్వారా వచ్చే ఉత్పత్తులకు పన్ను మినహాయింపు కూడా ఇస్తామన్నారు.

మహిళల ప్రగతి కోసం రేవంత్ సర్కారు కృషి: సీతక్క

అభద్రతాభావం నుంచి ఆత్మవిశ్వాసం వరకు, ఆర్థిక కష్టాల నుంచి సంపద సృష్టించే స్థాయికి, వివక్షత నుంచి వికాసం దిశగా... మహిళల ఆర్థిక, సామాజిక ప్రగతికి రేవంత్‌రెడ్డి సర్కారు కృషి చేస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఎస్‌హెచ్‌జీ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు 20కిపైగా వ్యాపారాలను ముందుకు తెచ్చామన్నారు. మహిళలు లక్షాధికారుల నుంచి కోటీశ్వరులుగా ఎదగాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పథకాలను ప్రతి మహిళా సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడమేకాకుండా ఆర్టీసీ అద్దె బస్సులకు ఆడబిడ్డలు యజమానులయ్యారని తెలిపారు. 600 బస్సులకు యజమానులను చేసేందుకు వచ్చిన ఆర్టీసీ శాఖకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పాలకులు పందికొక్కుల్లా తిన్నారు

ఏ రోజూ ఆడబిడ్డలను పట్టించుకోలేదు

పరేడ్ గ్రౌండ్ మహిళా శక్తి సభలో భట్టి

హైదరాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం, చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పుల సొమ్మును బీఆర్ఎస్ పాలకులు పందికొక్కుల్లా తిన్నారు తప్ప.. ఏ రోజూ మహిళా అభ్యున్నతి, డ్వాక్రా సంఘాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఇందిరా మహిళా శక్తి సభలో ఆయన మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. వడ్డీ లేని రుణాలు ఇచ్చి కంటికి రెప్పలా కాపాడుకున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఇందిరా క్రాంతి పథకాన్ని(ఐకేపీ) గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. స్వయం సహాయక సంఘాల గురించి మాట్లాడటానికి అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ నాయకులకు సమయం ఇవ్వకుండా నియంతృత్వంగా వ్యవహరించారని మండిపడ్డారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తాము నిర్ణయిస్తే.. ఇది సాధ్యమేనా..? అంటూ హేళన చేశారని అన్నారు. పదేళ్లలో రాష్ట్ర ఆదాయం, అప్పుల సొమ్మును పందికొక్కుల్లా తిన్నారు తప్ప.. మహిళా సంఘాలకు కనీసం రూ.10 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదన్నారు. తాము రూ.20 వేల కోట్ల రుణాలిస్తామని చెప్పి.. రూ.21 వేల కోట్లు ఇచ్చి చూపించామని తెలిపారు. ఈ రుణాలను వ్యాపారంలో పెట్టడానికి మార్గం చూపామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలను సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వాములను చేయాలన్న ఉద్దేశంతో 1,000 మెగావాట్లకు ఎంవోయూలు చేయించామని భట్టి పేర్కొన్నారు.

## తెలంగాణలో మరో నాలుగు మెగా ప్రాజెక్టులు

**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు మరింత ఊతమిచ్చేలా మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో నాలుగు కొత్త మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.3,225 కోట్ల పెట్టుబడులతో వస్తున్న ఈ పరిశ్రమలు, రాష్ట్ర పరిశ్రమల రంగానికి మరింత ప్రాధాన్యతను తీసుకురానున్నాయి. ఈ నాలుగు ప్రాజెక్టుల్లో అత్యంత కీలకమైనది అమరరాజా గిగా ఫ్యాక్టరీ మూడో దశ నిర్మాణం. రూ.1,900 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ యూనిట్, 262 ఎకరాల విస్తీర్ణంలో నెలకొననుంది. తొలి దశలో రూ.1,200 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన ఈ గిగా ఫ్యాక్టరీ, 2026 డిసెంబర్ నాటికి 3 గిగావాట్ల సామర్థ్యాన్ని చేరుకోనుంది. ఈ ప్లాంట్‌లో తయారయ్యే వాల్వ్ రెగ్యులేటెడ్ లీడ్ యాసిడ్ బ్యాటరీలు ఫోర్డ్, హోండా, హ్యుందాయ్, మహీంద్రా, మారుతి, టాటా మోటార్స్ తదితర దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు సరఫరా కానున్నాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

అల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.800 కోట్ల పెట్టుబడితో లిథియం ఫెర్రో ఫాస్ఫేట్ (%వాఫ్రీ%) టెక్నాలజీ ఆధారిత బ్యాటరీలు మరియు ఇతర కీలక పదార్థాలను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్లాంట్ దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో నిర్మాణం పూర్తి చేయనుంది. మొత్తం మూడు సంవత్సరాల్లో పూర్తి కాబోయే ఈ ప్రాజెక్ట్ ద్వారా 300 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

ఇక లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.502 కోట్ల పెట్టుబడితో వ్యర్థాల ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఇది 20 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో విస్తరించనుంది. ఏడాదికి 1.50 లక్షల టన్నుల మెటీరియల్ హ్యాండ్లింగ్ సామర్థ్యంతో పనిచేసే ఈ పరిశ్రమ ద్వారా 414 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.
సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.23 కోట్ల పెట్టుబడితో లిథియం అయాన్ సెల్ల కోసం స్టీల్ క్యాన్లు, క్యాప్ల తయారీ చేయనుంది. దివిటిపల్లిలో 6 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ పరిశ్రమ ద్వారా 150 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

ఈ నాలుగు ప్రాజెక్టుల ద్వారా భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా తెలంగాణను బ్యాటరీ ఉత్పత్తి కేంద్రంగా మారుస్తూ, పరిశ్రమల అభివృద్ధికి మరింత ఊతమిచ్చే అవకాశముంది. పరిశ్రమల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతుతో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించే దిశగా ఈ ప్రాజెక్టులు కీలకంగా మారనున్నాయి.

## మహిళలను ఎదగనిద్దాం... మహిళలను గౌరవిద్దాం

బహుమతులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలకు మంచి స్ట్రెంత్ ఇచ్చేలా ఈ రన్ ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలియజేశారు. అలాగే అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ మానసికంగా, శారీరకంగా అందరూ ధృడంగా ఉండాలన్నారు. సమాజంలో మహిళలంటే ఒకప్పుడు చిన్నచూపు ఉండేదని.. సమాన పనికి సమాన వేతనం కావాలని ఒకప్పుడు జరిగిన గాథరింగ్‌తో మొదలైంది ఈ మహిళా దినోత్సవం అని చెప్పారు. సమానత్వం మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. మహిళలకు పుషులకు తేడా ఏమీ లేదని.. అందరూ సమానమే అనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. మహిళల భద్రత కోసం పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు.
ఉద్యోగ, ఉపాధి, వ్యాపారాల కోసం ఇతర దేశాల నుంచి హైదరాబాద్ వస్తున్నవారు ప్రశాంతంగా ఉంటున్నారంటే కారణం పోలీసులన్నారు. ఎప్పుడూ పోలీసులపైనే ఆధారపడకుండా.... ప్రతి మగవాడు ప్రతి మహిళను తమ ఇంట్లో ఒక ఆడబిడ్డలాగా చూస్తే మహిళలు క్షేమంగా ఇంటికి తిరిగి రాగలుగుతారని చెప్పుకొచ్చారు. ఇటీవలి కాలంలో మత్తు మన జీవితాలను చిత్తు చేస్తోందని.. మన గౌరవాన్ని తగ్గిస్తోందన్నారు. మాదకద్రవ్యాల నుంచి ఈ సమాజాన్ని చైతన్యవంతంగా మార్చాలన్నారు. మహిళల రక్షణకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 'మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. మహిళలను ఎదగనిద్దాం... మహిళలను గౌరవిద్దాం.... మహిళలను ఆత్మ గౌరవంతో తలెత్తుకొని తిరుగనిద్దాం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.
సీతక్క ఉమెన్ ఆఫ్ స్ట్రగుల్: సీపీ ఆనంద్
'మీ అందరూ ఇక్కడికి వచ్చినందుకు సంతోషంగా ఉంది. కింది స్థాయి నుంచి మంత్రిగా ఎదిగిన సీతక్క మన ముఖ్య అతిథి. సీతక్క ఉమెన్ ఆఫ్ స్ట్రగుల్. అందరికీ సీతక్క ఆదర్శం. కమిషనరేట్ పరిధిలో 20 మందిలో డీసీపీల్లో 8 మంది మహిళా డీసీపీలు ఉన్నారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలో ఇటీవల మహిళా షో(%వాప్రశీ%)లను నియమించాం. కమిషనరేట్ లో 18 వేల మంది పోలీసు సిబ్బందిలో 30 శాతం మంది మహిళలే ఉన్నారు. ఇవన్నీ మహిళా ప్రోగ్రెస్‌కు నిదర్శనం' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.
నెక్లెస్ రోడ్డులో...
అంతకుముందు నెక్లెస్ రోడ్డులో రన్‌ఫర్ యాక్షన్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెండా ఊపి రన్ ఫర్ యాక్షన్‌ను మంత్రి ప్రారంభించారు. 2కె రన్, 5కె రన్‌లో సుమారు 4 వేల మంది రన్నర్స్ పాల్గొన్నారు. నెక్లెస్ రోడ్ నుంచిఅమర వీరుల స్తూపం మీదుగా తెలుగు తల్లి ఫ్లై ఓవర్ నుంచి తిరిగి నెక్లెస్ రోడ్డు వరకు 5కె రన్ జరిగింది. అలాగే నెక్లెస్ రోడ్ నుంచి సెక్రటేరియట్ మీదుగా తిరిగి నెక్లెస్ రోడ్డు వరకు 2కె రన్ సాగింది.

## మగువల రక్షణే మకుటంగా.. మోడీ పాలనలో మహిళా శకం!

ప్రశ్నించరు? ఈ ధోరణి మారాలి. అబ్బాయిలనూ ప్రశ్నించాలి" అంటూ ప్రధాని మోడీ సమాజంలో పాతుకుపోయిన వివక్షాపూరిత ధోరణులపై ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో మహిళల భద్రతకు, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని, చట్టాలను, నిబంధనలను సవరించామని తెలిపారు. అత్యాచారం వంటి కిరాతక నేరాలకు పాల్పడేవారికి మరణశిక్ష విధించేలా చట్టాలను కఠినతరం చేశామని ప్రధాని స్పష్టం చేశారు.
గ్రామీణ మహిళలే దేశానికి ఆత్మ
గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన ఆవశ్యకతను ప్రధాని మోడీ నొక్కి చెప్పారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మ వంటి వారని, వారిని విస్మరిస్తే దేశాభివృద్ధి అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షలాది మంది ముస్లిం మహిళల జీవితాలను నాశనం కాకుండా కాపాడామని, ఇది మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ప్రధాని తెలిపారు.

మహిళా సారథ్యంలో విజయాల వెల్లువ
మహిళల నేతృత్వంలోని అనేక సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వయం సహాయక సంఘాల నుంచి కార్పొరేట్ కంపెనీల వరకు మహిళలు అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతున్నారని, ఇది దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాద బలంతోనే తాను ఈ రోజు ప్రపంచంలోనే అత్యంత ధనికుడిగా నిలిచానని భావోద్వేగంతో ప్రకటించారు.

మోదీ ప్రసంగం మహిళా సాధికారత పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని, దృఢ సంకల్పాన్ని మరోసారి చాటిచెప్పింది. మహిళా భద్రత, సమానత్వం, సాధికారతలే లక్ష్యంగా ఆయన ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశంలో ఒక నూతన శకానికి నాంది పలుకుతున్నాయి. మహిళలు అన్ని రంగాల్లోనూ పురోగమిస్తేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందనే ఆయన మాటలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఉన్నాయి.

## గడువులోగా స్కూళ్లు రెడీ కావాలి

పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సీఎం సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలన్నారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

అయిలమ్మ మహిళా వర్సిటీలో మౌలిక వసతులు..
వీరనారి చాకలి అయిలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఆ స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని సీఎం రేవంత్ సూచించారు. ప్లే గ్రౌండ్, అకాడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముగిసిన స్పష్టం చేశారు. అనంతరం పర్యాటక శాఖపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష జరిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్ట్ లకు నిధులివ్వండి

దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు.
అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్ లో ఉందని, డోర్నకల్%-%భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్%-%హసన్ పర్తి%-% చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరపున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్ ,టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.

### తెలంగాణ హక్కుల సాధనకు ఐక్యంగా

## పోరాడుదాం

**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రజాభవన్‌లో భట్టి అధ్యక్షతన నేడు తెలంగాణ ఎంపీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు.
కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు. మొత్తం దాదాపు 28 అంశాలపై సమావేశంలో చర్చించినట్లు భట్టి తెలిపారు. విభజన సమస్యలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

సమయాభావం వల్లే రాలేకపోతున్నాం
%కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తో పాటు బిజెపి ఎంపిలందర్ని భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. అలాగే బిఆర్ ఎస్ పార్టీ సైతం ఆకస్మికంగా సమావేశం పెట్టడంతో హాజరుకాలేకపోతున్నామని , మరోసారి
ఇటువంటి సమావేశం నిర్వహిస్తే ముందుగానే సమాచారం ఇవ్వాలని భట్టిని ఆ పార్టీ కోరింది.

## మగువల రక్షణే మకుటంగా.. మోడీ పాలనలో మహిళా శకం!

ప్రశ్నించరు? ఈ ధోరణి మారాలి. అబ్బాయిలనూ ప్రశ్నించాలి" అంటూ ప్రధాని మోడీ సమాజంలో పాతుకుపోయిన వివక్షాపూరిత ధోరణులపై ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో మహిళల భద్రతకు, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని, చట్టాలను, నిబంధనలను సవరించామని తెలిపారు. అత్యాచారం వంటి కిరాతక నేరాలకు పాల్పడేవారికి మరణశిక్ష విధించేలా చట్టాలను కఠినతరం చేశామని ప్రధాని స్పష్టం చేశారు.
గ్రామీణ మహిళలే దేశానికి ఆత్మ
గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన ఆవశ్యకతను ప్రధాని మోడీ నొక్కి చెప్పారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మ వంటి వారని, వారిని విస్మరిస్తే దేశాభివృద్ధి అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షలాది మంది ముస్లిం మహిళల జీవితాలను నాశనం కాకుండా కాపాడామని, ఇది మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ప్రధాని తెలిపారు.

మహిళా సారథ్యంలో విజయాల వెల్లువ
మహిళల నేతృత్వంలోని అనేక సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వయం సహాయక సంఘాల నుంచి కార్పొరేట్ కంపెనీల వరకు మహిళలు అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతున్నారని, ఇది దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాద బలంతోనే తాను ఈ రోజు ప్రపంచంలోనే అత్యంత ధనికుడిగా నిలిచానని భావోద్వేగంతో ప్రకటించారు.
మోదీ ప్రసంగం మహిళా సాధికారత పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని, దృఢ సంకల్పాన్ని మరోసారి చాటిచెప్పింది. మహిళా భద్రత, సమానత్వం, సాధికారతలే లక్ష్యంగా ఆయన ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశంలో ఒక నూతన శకానికి నాంది పలుకుతున్నాయి. మహిళలు అన్ని రంగాల్లోనూ పురోగమిస్తేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందనే ఆయన మాటలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఉన్నాయి.

## ఆ క్రెడిట్ వారు తీసుకున్నా ఏం కాదు.

**హైదరాబాద్, మార్చి 8 (అక్షరం న్యూస్):**
వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కలిశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు కొండా సురేఖ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగులో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అరగంటకు పైగా తమతో చర్చించి సానుకూలంగా స్పందించారని అన్నారు. వరంగల్‌కు సంబంధించి తాము అడిగిన సమస్యలతో పాటు వరంగల్ రింగ్ రోడ్డుకు కృషి చేస్తామని అశ్విని వైష్ణవ్ స్వయంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భగా అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట డివిజన్ వేరుగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదని.. దానిపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా ఇక్కడి సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని మంత్రి కొండా సురేఖ గుర్తుచేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి..

## మహిళలను సన్మానించిన డిసిసిబిడైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నపూర్ణ దంపతులు







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం పందితాపురం లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అంగన్వాడీ మహిళలకు, ఆశా వర్కర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ స్త్రీ దేవునికి ప్రతిరూపంగా కనిపించని దేవత కంటే కనపడే అమ్మ గొప్పదని, ఒక స్త్రీ ఒక భార్య లాగా ఒక తల్లి లాగా ఒక చెల్లి లాగా తన ఇంటికి సమాజానికి వెలుగులను పంచుతున్న స్త్రీమూర్తులను గౌరవించుకోవడం మన సాంప్రదాయమని, స్త్రీని అవమానించడం వలన మహాభారత యుద్ధం, జరిగిందని, రావణాసురుని వద జరిగిందని, అలాంటి స్త్రీమూర్తులని గౌరవించుకోవడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సహజంగా స్త్రీకి సహనం, మానవత్వం, ఓర్పు పురుషుడి కంటే చాలా ఎక్కువని, ఆనాడు మొదట దేవతామూర్తులకే భగవంతుడు ప్రాధాన్యమిచ్చాడని, అందుకే ముందు మనమంతా లక్ష్మీనారాయణ, పార్వతి పరమేశ్వరులు, రాధాకృష్ణులు అనిపించుకుంటాము. ఈనాడు మహిళలు క్రీడలలో, రాజకీయాలలో సాంకేతిక రంగాలలో, ఉద్యోగ బాధ్యతలలో ఒక్కటేమిటి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పురుషులకు దీటుగా విజయం సాధిస్తున్నారని అభివర్ణించారు. ఇంకా మన దేశం లో స్త్రీలకు రక్షణ లేకపోవడం, చాలా దురదృష్టకరమని, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని దానిలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాబోయే రోజులలో 33% రిజర్వేషన్ కల్పించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలక్ష్మి,నాగ, బసవమ్మ వెంకటమ్మ, సొందుబి, లక్ష్మి, ప్రమీల, దర్గా, రామలక్ష్మి, అరుణ, కవిత, అంజమ్మ నాగమణి, రత్న, కమల, ఆరోగ్యం, మంగతాయిఅన్నపూర్ణ, ధనలక్ష్మి, నీల, మరియు గ్రామ పెద్దలు బానోతు నరసింహ నాయక్ శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బానోత్ జవహర్లాల్‌కి టిఆర్ఎస్ నాయకులుఘన నివాళి..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 8 (అక్షరంన్యూస్)

ఈర్లపూడి గ్రామంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోతు మదన్ లాల్ సోదరుడు బానోత్ జవహర్లాల్ యాక్సిడెంట్ లో మరణించారు. వారి పార్థివ దేహానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు వైరా టౌన్ నాయకులు ఏదునూరి శ్రీను ఆదూరి ప్రేమ్ తదితరులు ఉన్నారు .

# గీర్వాణి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 08 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనా ఫలించవని, ప్రతి సంవత్సరం ఏదో ఒక ఇతివృత్తం(థీం) తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, పురుషులకంటే మహిళలు తామేమి తక్కువ కాదని అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో వారికి మంచి గుర్తింపు ఇవ్వాలని మహిళల గురించి చాటి చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత కు తన తోటి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులందరు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు,సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన అనూష,వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

## మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది..

## ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపమురళీకృష్ణ










ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి వైరా 8( అక్షరంన్యూస్)

మహిళలు ఎదిగితే సమాజ అభివృద్ధి చెందుతుందని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అన్నారు వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా శ్రీ దత్త సాయి మందిరంలో అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగిందిఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా ముఖ్యమైందని మహిళలు విద్యా ఉపాధి రాజకీయ రంగాల్లో ముందున్నారని విద్య ఉపాధి వంటి రంగాలు మహిళ లకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని ఆర్థిక సంరక్షణ ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒకవేళ మహిళ విజయవంతురాలు అయితే కుటుంబాలతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని మహిళలు మేధాశక్తి చాల గొప్పదని కుటుంబం నిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉందని అన్నారు.నేటి సమాజంలో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతున్నారని వివిధ రంగాల్లో శైలిలో రాణిస్తున్నారని అంది వచ్చిన అవకాశాలు వినియోగించుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారని అన్నారు.కొన్ని రంగాల్లో పురుషుల కంటే ముందు వరుసలో ఉన్నారని మహిళలు అన్నింటిలో ప్రాధాన్యత చూపిస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు రాజకీయాలు పోటీ చేస్తూ వివిధ పదవులు అదిరోహిస్తూ ఎక్కడ తాము తక్కువగా లేవని నిరూపించుకుంటున్నారని అన్నారు.

అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం 5 వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత క్లబ్బు మహిళ కోఆర్డినేటర్ గద్దె నీరజ తో పాటుగా పైడిపల్లి శ్రావణి కేతినేని సరిత చెరుకూరి అరుణ చెరుకూరి రాజ్యలక్ష్మి నల్లమోతు లక్ష్మీ చెరుకూరు నిర్మల ఏపూరి భారతి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూత ల బుచ్చి రామారావు సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ



జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ రామగుండంలో గత కొంతకాలంగా నిరుపేద కుటుంబ యజమాని దివా క్యాన్సర్ మహమ్మారి బారిన పడి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ ఇబ్బంది పడుతున్నాడు. స్థానికులు మున్నా సమాచారంతో పల్లికొండ రాజేష్ భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమాకు ఈ విషయం గురించి తెలిపారు. వెంటనే స్పందించి వారికి నిత్యవసర వస్తువులను అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న దివా కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని దివాను ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ మహిళలు భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమాతో పాటు, మేడం సుమలత, సమాజ సేవకులు రేవతి, సుజాత, ఏఎన్ఎంలు లక్ష్మి, శ్రీలతలను పుర ప్రముఖుల మధ్య శాలువాతో పల్లికొండ రాజేష్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో గున్నాల శ్రీనివాస్, సాదు సత్యనారాయణ, ఎత్రాయి శీను, కలవల శ్రీనివాస్, ఆరుముల్ల సదానందం, బింగి నరేష్ పల్లికొండ రాజేందర్, మున్న, గారె రవితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పెన్నిధి రాయల నాగేశ్వరరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

పిండిప్రోలు గ్రామ సర్పంచి ఎంపీటీసీ పేద ప్రజల పెన్నిధి ఆదర్శ ప్రజా ప్రతినిధి,రైతు కూలీల పోరాటంలో జీవితాన్ని దార పోసిన కామ్రేడ్ రాయల్ నాగేశ్వరరావు కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులో ఆయన ఎనిమిదో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల్ నాగేశ్వరావు నివాళు లర్పించడం అంటే కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయడమేనని ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు రాయల్ నాగేశ్వరరావు జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసి వారి అన్నల అడుగుజాడల్లో తూదకంటూ నడిచిన మహనీయుడు అని ఆయన అన్నారు. వారసత్వంగా వచ్చిన ఆస్తిని కూడా విప్లవోద్యమం కోసమే రంగరించిన ఆదర్శమూర్తి అని అన్నారు జిల్లాలో తిరుమల పాలెం సమితి పరిధిలో రాయల్ నాగేశ్వరరావు పోరాటాలతో ప్రజలకు స్వేచ్ఛ వాయువులు లభించాయని ఈ సందర్భంగా కొంనీ ఆడారు.

రేపు జరిగే రాయల సుభాష్ చంద్రబోస్ స్ తొమ్మిదవ వర్ధంతి సభను ఈ సందర్భంగా బైక్ ర్యాలీను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఈ నివాళి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ కొల్లేటి నాగేశ్వరరావు శిరోమణి ఝాన్సీ లలిత మంగతాయి శోభ ఆజాద్ వెంకటేష్ కే శ్రీను అశోక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి పట్టణంలో చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై గొల్లపెల్లి అనూష



చొప్పదండి /కరీంనగర్,మార్చి 08 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష ప్రారంభించారు. శనివారం రోజు మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎస్సై కి యూత్ సభ్యులు పూల బొకేతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది మిత్రులు కలిసి గత 5 సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఉ కార్యక్రమంలో ఈ రోజు దాత నిజానపురం చందు సహకారంతో 300 మందికి మజ్జిగ పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మహేశుని మల్లేశం, జిట్టా కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, చిట్యాల శ్రీకాంత్, గంగు రాజు, పొన్నం శ్రీనివాస్, రిషి, మహమ్మద్ సిద్దిక్ అలీ, మహబూబ్ ఖాన్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సత్రంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /వైరా8 (అక్షరంన్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆర్యవైశ్య మండల పట్టణ మహిళా సంఘం వైరా వారి ఆధ్వర్యంలో శనివారం ఆర్యవైశ్య సత్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మహిళలు ఆటపాటలతో డ్యాన్సులతో సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు నిర్వహించారు ఆర్యవైశ్య మండల అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత మండల కార్యదర్శి రాయలరోజా కోశాధికారి మిట్టపల్లి పద్మ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షురాలు అను మోలు కుమారి సెక్రటరీ మిట్టపల్లి మంజుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత నూకల అన్నపూర్ణ కొప్పురావు ఝాన్సీ రంగా వాసవి మిట్టపల్లి మహాలక్ష్మి రాయపూడి రజిని రాయల అన్నపూర్ణ వజ్జినే పల్లి సునీత మిట్టపల్లి సుజాత శేషు కుమారి పైడిపల్లి శ్రావణి కేతినేని సరిత చెరుకూరి అరుణ చెరుకూరి రాజ్యలక్ష్మి నల్లమోతు లక్ష్మీ చెరుకూరి నిర్మల వేమూరి భారతి మాదినేని నాగరాణి నందిగామ సుజాత తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో పలు పరామర్శల కార్యక్రమాల్లో పాల్గొన్న.. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)**

కొత్తగూడెం పట్టణంలో ఇటీవల జరిగిన పలువురి మరణం పట్ల రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుశనివారం వారి కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులుఎం ఏ రజాక్ తల్లి ఇటీవల మరణించారు. కొత్తగూడెం పట్టణంలోని రజాక్ స్వగృహానికి కొత్వాల వెళ్లి రజాక్ తోపాటు ఆయన సోదరులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ప్రముఖ గాయకులు,



కొత్తగూడెం బాలోత్సవ్ నిర్వాహకులు మద్దెల శివకుమార్ సతీమణి ఇటీవల మరణించగా, విద్యానగర్ కాలనీ లోని ఆయన స్వగృహానికి కొత్వాల వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. కొత్తగూడెం పట్టణం కూలీలైన్ లోని నిమ్మన సత్యనారాయణ (ఇడ్లి సత్తి) మాతృమూర్తి నిమ్మన మహాలక్ష్మి మరణించగా, ఆమె భౌతికకాయానికి కొత్వాల పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎం ఏ రహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## మద్నూర్ పోలీస్ స్టేషన్లో మహిళ సిబ్బందికి సన్మానం



**మద్నూర్ /మార్చ్ 08(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ పోలీస్ స్టేషన్ కేంద్రంలో ఎస్సై విజయ్ కొండా ఆధ్వర్యంలో మహిళ సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది. శనివారం రోజున పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుళ్లకు శాలువా, పుష్పగుచ్ఛం అందించి వారికి మహిళ దినోత్సవం తెలుపడం జరిగింది. ఎస్సై విజయ్ కొండా మాట్లాడుతూ మహిళలు మగ వారితో సమానం అన్ని రంగాలు విద్య, ఉద్యోగ, ప్రవేటు రంగాలలో వారి యొక్క జ్ఞాన నైపుణ్యం తో మంచి ఉద్యోగాలలో స్థిరపడటం జరిగిన విషయాన్నీ తెలియజేశారు. అమ్మాయిలకు కూడా మంచి విద్య అందించి వారి ఉజ్వల భావ్విత్తుకు తల్లిదండ్రులు బాధ్యత తో సహకారం అందించాలని కోరారు. మహిళ దినోత్సవం సందర్భంగా మహిళ కానిస్టేబుళ్లు ప్రియాంక, సుజాత, నవ్య కు స్టేషన్ సిబ్బంది మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

### మహిళా దినోత్సవం సందర్బంగా ఎస్సై కి సన్మానం

**-సన్మానించిన చొప్పదండి**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 08 (అక్షరం న్యూస్)**

మహిళా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ అనూష కి, సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, గుండేటి విజయ్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో..ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గురుకుల ఉపాధ్యాయులకు..విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానం..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 8 ( అక్షరంన్యూస్)**

వైరాలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు తల్లిదండ్రులందరూ ప్రిన్సిపాల్ రమా తో పాటు ఉపాధ్యాయులకు ఘనంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా కేకును కట్ చేసి ఎంతో ఆనందంతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమా మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పాఠశాలలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. విద్యార్థులందరూ కూడా ఉత్తమ మహిళలుగా గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు.. తమను గుర్తించి సన్మానించినందుకు గాను తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు నందిగామ మనోహర్, , డి శ్రీనివాస్, బానోతు నరసింహారావు, కుదురుపాక దర్గయ్య,, కారుమంచి వెంకన్న, నందిగామ దయామణి, డి యశోద, కే. సంధ్యారాణి,కారుమంచి భవాని, తదితరులు పాల్గొన్నారు..



### పాల్వంచ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలిపిన.. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)**

పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ మాజీ డైరెక్టర్చిల్లా వెంకన్న శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిలి చెందారు. వెంకన్న 2005 - 2012 సంవత్సరం వరకు పాల్వంచ సొసైటీ డైరెక్టర్ గా వున్నారు. పాల్వంచ మండలం పరిధిలోని మొండికట్ట (సత్యనారాయణపురం) గ్రామంలోని ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెపిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ రౌతు రామారావు, ప్రముఖ న్యాయవాది అంబేద్కర్, ప్రభాకర్, సూరయ్య, మోహనరావులి, తదితరులు పాల్గొన్నారు.

### మదన్ లాల్ సోదరుడు జవహర్ లాల్ మృతిపట్ల మాజీ ఎంపీ నామ సంతాపం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)**



ఖమ్మం: వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సోదరుడు, మేడ్చెల్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపాల్, డీఎస్పీ బాణోత్ జవహర్ లాల్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతికి బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. జవహర్ లాల్ కుటుంబానికి నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. జవహర్ లాల్ పోలీస్ శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతి చెందటం బాధాకరమని, ఆయన సేవలు చిరస్మరణీయమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### మదన్ లాల్ సోదరుడు జవహర్ లాల్ కిఘన నివాళులర్పించిన..జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 8 (అక్షరంన్యూస్)**



ఖమ్మం: వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సోదరుడు, మేడ్చెల్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపాల్, డీఎస్పీ బాణోత్ జవహర్ లాల్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ జవహర్ లాల్ పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వహర్ లాల్ కుటుంబానికి సైదులు నాయక్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. జవహర్ లాల్ పోలీస్ శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతి చెందటం బాధాకరమని, ఆయన సేవలు చిరస్మరణీయమని సైదులు నాయక్ పేర్కొన్నారు.

## పాండురంగాపురం ..మల్కాన్గిరి రైల్వే లైన్ మంజూరుకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు..

**సారపాక (భద్రాచలం) వరకు తక్షణమే నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి...**

**సత్తుపల్లి-కొవ్వూరు, పెనుబల్లి-కొండపల్లి రైల్వే ప్రాజెక్టుల మంజూరుకు లేఖ.**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , పాండురంగాపురం - మల్కాన్గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చే లేఖ అందించారు. ఈ రైల్వే మార్గాన్ని సారపాక (భద్రాచలం) వరకు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలయితే భద్రాచలానికి తరలి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం లభిస్తుందని, యాత్రికుల సంఖ్య పెరిగే అవకాశముందనిమంత్రి పేర్కొన్నారు.

గోదావరి నదిపై నిర్మించాల్సిన రైల్వే బ్రిడ్జి పనులను కూడా వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. ముందుగా సారపాక వరకు రైల్వే లైన్ను పూర్తిచేస్తే, భక్తులు రైలు మార్గంలో సారపాక చేరుకుని, అక్కడి నుంచి బస్సులు మరియు ఇతర రవాణా సదుపాయాల ద్వారా భద్రాచలానికి చేరుకునే వీలుంటుందని వివరించారు. ఈ సందర్భంగా, సత్తుపల్లి - కొవ్వూరు మరియు పెనుబల్లి (ఖమ్మం) - కొండపల్లి (అమరావతి) వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా కోరారు.

## అక్షరం ఎఫెక్ట్::::

**-కలప అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలే...**

**-అక్రమంగా కలప తరలిస్తే సమాచారము ఇవ్వండి .. ఎఫ్ఆర్ఓ కె.తేజస్విని**





**భద్రాద్రికొత్తగూడెం,పినపాక,మార్చి08(అక్షరం న్యూస్):**

అటవీ అధికారులు ఉన్నట్టా.. లేనట్టా..? పినపాక లో ఏం జరుగుతుంది అనే అక్షరం కథనానికి స్పందించిన అటవీ క్షేత్రాధికారిని కె . తేజస్విని శుక్రవారం రాత్రి నుండి కలప అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులను పట్టుకొనుటకు ప్రత్యేక చొరవ తీసుకుని గోదావరి తీర ప్రాంతంలో తమ బృందంతో విస్తృత స్థాయి చర్యలు చేపట్టారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ .బయ్యారం అటవీ శాఖ కార్యాలయం పరిధిలో ఎవరైన కలపను అక్రమంగా సరఫరా చేసినా, అనుమతి లేకుండా కలప విక్రయాలు జరిపినా సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని కోరారు. ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఎలాంటి కలప అక్రమ రవాణా జరగడం లేదని తెలిపారు. ఎవరైన అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

అక్రమంగా కలప రవాణా చేస్తూ గోదావరి పరివాహక ప్రాంతాలలో నిల్వ ఉంచుకుంటున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేశామన్నారు. ఇకపై ప్రతిరోజూ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి బీట్ పరిధిలో అధికారులు తనిఖీలు చేపడతారన్నారు. అటవీ శాఖ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

### సమాజంలో స్త్రీ పాత్ర చాలా ముఖ్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రికొత్తగూడెం మార్చి08(అక్షరం న్యూస్):**

మహిళా అనేది ప్రకృతి ప్రతిగా అందానికి నిర్వచనం ఇంటికి దీపం ఇల్లాలు అమృతాన్ని వర్షించే అమ్మగా అనునాయించే అక్కగా అనురాగాన్ని పంచే చెల్లిగా ఆత్మీయతను కురిపించే భార్యగా ఆమె ఒక కుటుంబానికి ఎంత సుపరిచితురాలో మహిళలకు మన దేశంలో అంత ప్రాధాన్యత ఉందని, మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని బొజ్జగుప్ప ఏకో టూరిజం స్పాట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర అనేది చాలా ముఖ్యమైనదని, పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా తమ హక్కులను కాపాడుకోవడానికి ముందుండి ఎన్నో విజయాలు సాధించారని ఒక టీచర్ గా, డాక్టర్ గా, పోలీస్ ఆఫీసర్ గా, పైలట్ గా రైతుగా, రైతు కూలీగా ఇంటి పనులు చేసే పని మనిషిగా ఇలా అన్ని హోదాలలో కూడా సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నది మహిళలే అని అన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సముచిత స్థానాన్ని అందించారని మనం నిత్యం ఆరాధించే విద్యా శక్తి, జ్ఞాన శక్తి, స్వరూపురాలైన అమ్మవారు కూడా స్త్రీలే అని ,స్త్రీని ఒక దేవతలా చూడడం ఆమెను జాగ్రత్తగా కాపాడుకోవడం అనేది అనాదిగా మన రక్తంలోనే జీర్ణించిపోయిందని అన్నారు. బొజ్జగుప్ప గ్రామంలోని గిరిజనులు చాలా కష్టజీవులని టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేయడానికి ఎంతో శ్రమించి ముందుకు వచ్చారని, సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న మన భద్రాచలంలో ఎంతోమంది టూరిస్టులు వస్తూపోతూ ఉంటారని వారికి మన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు గిరిజన వంటకాలు తెలిసే విధంగా చేయడం కోసం ప్రయత్నం చేశామని అందుకు చాలావరకు సత్ఫలితాలు పొందామని అన్నారు. గ్రామాలలో సహజంగా పండే కరక్కాయలు ఇప్ప పూలు వాటిని అందంగా డిజైన్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి వాటి ప్రాచుర్యాన్ని తెలపడం కోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు మాట్లాడుతూ మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని, సమాజంలో మహిళలకు అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ కలిసి జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులను సన్మానం చేశారు. దిగ్విజయంగా మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని కూడా జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు సన్మానించి అనంతరం గిరిజన మహిళలు తయారుచేసిన రాగిజావను సేవించారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా శక్తి ఉపాధ్యక్షురాలు సుధారాణి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కులకై కలిసికట్టుగా పోరాడుదాం

### మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్**
జర్నలిస్టుల సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేద్దామని మంథని డివిజనల్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అన్నారు. శనివారంమంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం శనివారం మంథనిలో జరిగింది. సమావేశానికి డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ కమిటీతో పాటు కమాన్ పూర్, ముత్తారం,రామగిరి,మంథని పాత్రికేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ నాలుగు మండలాల సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ప్రెస్ క్లబ్ విధి విధానాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ రాజకీయాలకు,కులాలకు, మతాలకు,వర్గాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను వార్తలుగా మలిచి ప్రజల కోణం నుంచి అందిస్తుందని అన్నారు. అలాగే పాత్రికేయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు.పాత్రికేయులపై అక్రమ కేసులు నమోదు చేస్తే వాటిని ఎత్తి వేసే వరకు న్యాయపోరాటం చేస్తుందని అన్నారు.పాత్రికేయులు విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైతే వారికి,వారి కుటుంబాలకు ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.పాత్రికేయ మిత్రులు నాణ్యమైన ఆలోచనత్మకమైన విశ్లేషణాత్మకమైన పరిశోధనాత్మకమైన వార్తలు అభిమానాన్ని చూరగొనాలని సూచించారు.పాత్రికేయ వృత్తిని గౌరవ ప్రధమైనదని దానికి భంగం కలగకుండా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి దక్కాల్సిన హక్కులను సాధించుకొనుటకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షులు జబ్బార్ ఖాన్, బొల్లవరం విజయనంద రావు,ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్,సహాయ కార్యదర్శి లు మాదరబోయిన కిషన్,మాటేటి కుమార్, కోశాధికారి గడిపల్లి అజయ్ కార్యవర్గ సభ్యులతో పాటు నాలుగు మండలాలకు చెందిన సుమారు 40 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## పాడుబడ్డ వ్యవసాయ బావిని పూడ్చివేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి08:**
మండలంలోని నిడిగొండ సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న పాడుబడ్డ వ్యవసాయ బావినివెంటనే పూడ్చివేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాడుబడ్డ వ్యవసాయ బావిని పరిశీలించారు. ఈ సం దర్భంగా రాజు మాట్లాడుతూ జాతీయ రహదారికి అనుకొని నిరుపయోగంతో పాటు ప్ర మాదకరంగా ఉన్న వ్యవసాయ బావిని వెంటనే పూడ్చివేసి ప్రజలకు ఎలాంటి హాని జరుగకుండా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉం దని అన్నారు. లేనిచో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి మహేందర్, యాదగిరి, అంజనేయులు, వెంకటేశ్వర్లు, ఐలయ్య, రాజు, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం మహిళ మూర్తులని వారిని గౌరవించడం అందరి బాధ్యత

### – మండల కాంగ్రెస్ నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 08 అక్షరం న్యూస్**
సృష్టికి మూలం మహిళ మూర్తులని వారిని గౌరవించడం అందరి బాధ్యత అని రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు బర్ల శ్రీనివాస్, ఆరెల్లి కొమురయ్య, ముత్యాల శ్రీనివాస్ తీగల సమ్మయ్య, దాసరి శివ, మోత్కూరి అవినాష్, ఎరుకల బాబురావు, కండెపోషం, రామగిరి నాగ రాజు, పీవీ గౌడ్, సిద్ధం రామనారాయణ ,బంకు మల్లేష్ ,సాదాచక్రి, బత్తుల శంకర్,గౌ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించి మహిళ నాయకురాళ్లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.రామగిరిమండల మహిళా అధ్యక్షురాలు రాధారెడ్డి, ఎక్స్ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసిరామ్ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామగిరి నాగరాజులావణ్య, మండల మహిళా నాయకురాలు జాగిరి రజిత, కెక్కర్ల స్వరూప, ఆరెల్లి విజయ, మొగిలి రేణుక, సదాలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

# స్త్రీ శక్తి స్వరూపిణి స్త్రీ లేకపోతే సృష్టి లేదు

### ప్రతి స్త్రీ ని గౌరవించాలి ఎస్సై దీకొండ రమేష్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్)**
పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ కానిస్టేబుల్ ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూస్త్రీ లేకపోతే సృష్టి లేదు అని .ప్రతి స్త్రీ ని గౌరవించాలి అని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థ వంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్య తలు సమర్థవంతంగా నిర్వహిస్తు న్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సుధాకర్ వీరస్వామి రత్నాకర్ లక్ష్మీరాజం గౌడ్ హెచ్ సి కిషన్ శ్రీనివాస్ రాము రాజేందర్ శివశంకర్ రాజు సతీష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం..



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్**
రాజీమార్గమే రాజమార్గం అని మంథని జూనియర్ సివిల్ జడ్జ్ మూల స్వాతి గౌడ్ అన్నారు. శనివారం మంథన కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి మూల స్వాతి గౌడ్,ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ బి.అనురాద,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి,ఎపిపి సందీప్,ఎజిపి,బి.ఆంజనేయులు,సి.ఐ.లు బి.రాజు,ప్రసాద్ రావు,ఎస్.ఐ.లు.దేగ రమేష్,పి.చంద్ర కుమార్, గోపతి నరేష్,కోట్టె ప్రసాద్, న్యాయవాదులు యు.సుబాష్,డి.విజయ్ కుమార్,శశిభూషణ్ కాచె,బాగ్య,రాచెర్ల రాజేందర్ లు పాల్గొన్నారు,ఈ సంధ్బంగ రాజీ మార్గం ద్వార పలు కేసులు పరిష్కారించారు. మొత్తం కేసులు 650 జరిమానా రుసుము 17,46,060/- వసూలు చేశారు.

## మహిళా పారిశుద్ధ కార్మికులను సన్మానించిన బిజెపి నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 8 అక్షరం న్యూస్:**
మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మండల గ్రామపంచాయతీ మహిళా కార్మికులను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండాలని మహిళ వ్యక్తి కాదు శక్తి అని గ్రామ పంచాయతీలో మహిళలు నిరంతరం గ్రామ పంచాయతీ పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, జిల్లా కౌన్సిలింగ్ మెంబెర్ ఉప్పుల కుమార్, గాండ్ల రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ లో హోరాహోరీగా క్రికెట్ పోటీలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్:**
మంథని (సెటినరీ కాలనీ) రామగిరి మండలం జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో లీగ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం జరిగిన మూడు మ్యాచ్లు ఉత్కంఠభరితంగా జరిగాయి. మూడు మ్యాచ్లో రెండు మ్యాచ్లు గెలిచిన వరంగలకు చెందిన వాగ్దేవి (అటానమస్) ఇంజనీరింగ్ కళాశాల సెమి ఫైనల్కు చేరుకుంది. ఉదయం జరిగిన మొదటి మ్యాచ్లో వరంగల్కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల జట్టు బిట్స్ కళాశాలను 28 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి 119 పరుగులు చేసింది. బన్నీ 42. కె తరుణ్ 25 పరుగులు చేయగా ఆర్కి 3 వికెట్లు తీశారు. అనంతరం బిట్స్ జట్టు 91 పరుగులు చేసి ఓటమి పాలయింది. మణికంఠ 29 పరుగులు చేయగా అఖిల్ 5, తరుణ్ 3 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా అఖిల్ ఎంపికయ్యారు. రెండవ మ్యాచ్లో బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్కు చెందిన శ్రీచైతన్య కళాశాలను 5 వికెట్ల తేడాతో ఓడించింది. శ్రీచైతన్య 85 పరుగులు చేసింది. వంశీకృష్ణ 25 పరుగులు చేయగా మణికంఠ 3, శివ 2 వికెట్లు తీశారు. బిట్స్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. ఆర్కి 35, లల్లూ పటేల్ 33 పరుగులు చేయగా సాయిరామ్ 3 వికెట్లు తీశారు. మ్యాయన్ ఆఫ్ ది మ్యాచ్గా మణికంఠ దక్కించుకున్నారు. సాయంత్రం వాగ్దేవి కళాశాల శ్రీచైతన్య కళాశాలను 5 వికెట్ల తేడాతో ఓడించింది. శ్రీచైతన్య 133 పరుగులు చేసి అలౌట్ అయింది. వసంత్ యాదవ్ 33, ప్రేమ్సాయి యాదవ్ 48 పరుగులు చేయగా కనకం తరుణ్ 4, వినయ్ 3 వికెట్లు తీశారు. వాగ్దేవి కళాశాల 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. నజీర్ అహ్మద్ 37, ఎండి మామూన్ 29, రెమో 23 పరుగులు చేయగా ప్రేమ్సాయియాదవ్ రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్కు ఆల్రౌండర్ వినయ్కు దక్కింది. బహుమతి ప్రధానోత్సవానికి సింగరేణి సంస్థ ఏరియా వర్క్షాప్ ఎజిఎం ఎర్రన్న ముఖ్యఅతిధిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వర్క్షాప్ ఇంజనీర్లు ఈశ్వర్రెడ్డి, సంజీవ్, పిడి పింగిళి కృష్ణారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళలు ఎదిగినప్పుడే నిజమైన సాధికారత

### – జిల్లా భూగర్భ జల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లావణ్య



**పెద్దపల్లి టౌన్ మార్చి 08 అక్షరం న్యూస్**
మహిళలు ఆర్థికంగా ఎదుగుదలతో పాటు స్వేచ్ఛ జీవితం గడిపినప్పుడే నిజమైన మహిళ సాధికారత అని జిల్లా భూగర్భ జల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లావణ్య పేర్కొన్నారు పెద్దపల్లి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో మహిళలు మహారాణులుగా రాణించడం గర్వించదగిన విషయమన్నారు కుటుంబ బాధ్యత మోసే వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తి సంపాదించే ఆదాయాన్ని ఇచ్చే వృత్తిలో ఎస్బిఐ లైఫ్ లైఫ్ మిత్రలుగా పని చేస్తూ ఆ కుటుంబానికి భరోసాగా నిలవడం అభినందనీయమన్నారు ఎస్బిఐ మహిళలను గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు ఎస్బిఐ లైఫ్ కరీంనగర్ ఏరియా డిప్యూటీ రీజినల్ మేనేజర్ కురుమల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టపరంగా వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు వివిధ రంగంలో పనిచేస్తూ మహిళలు పార్ట్ టైం గా లైఫ్ ఇన్సూరెన్స్ లో అదనపు ఆదాయాన్ని సంపాదిస్తూ కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారని వివరించారు అనంతరం కేక్ కట్ చేశారు మిఠాయిలు పంచారు మహిళలను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పెద్దపల్లి డివిజన్ మేనేజర్ మెల్ల మురళీమోహన్ బ్రాంచ్ మేనేజర్ కుమారస్వామి ఉద్యోగులు మహిళలు పాల్గొన్నారు

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అట్టహాసంగా మహిళా దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి టౌన్ మార్చి 7 అక్షరం న్యూస్‌బీ**
శనివారం రోజున పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కే. స్వప్నారాణి గారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లుగా, లాయర్లుగా, ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా, సాఫ్ట్వేర్, ఆర్మీ ,నేవీ వ్యాపార రాజకీయ రంగాలలో తమదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నారని తెలియజేశారు.అదేవిధంగా పనిచేసే ప్రదేశాలలో మహిళలపై అక్రమాల గురించి, సైబర్ నేరాల గురించి సోషల్ మీడియాలో జరిగే వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి గారు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ స్థాయి నుండి కష్టపడి చదివి మీ యొక్క తల్లిదండ్రుల కలలు సాధించాలని భవిష్యత్తులో మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా విచ్చేసిన స్వప్న రాణి మేడమ్ ని మరియు రజినీదేవి మేడమ్ నీ అదేవిధంగా కళాశాల మహిళా ఉపాధ్యాయురాళ్లని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ గారు మరియు ప్రిన్సిపాల్ జే .రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మథర్ తెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**పెద్దపల్లి రూరల్ మార్చి8 అక్షరం న్యూస్‌బీ**
పెద్దపల్లి జిల్లాలోని మథర్ తెరిస్సా ఇంజ నీరింగ్ కళాశాలలో అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇందులో కళాశాల మహిళా అధ్యాపకులు, మహిళా విద్యార్థులు తమ ప్రతిభను కనపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అడవెల్లి నవత గారు మహిళల అభ్యున్నతిని కొనియాడారు. కళాశాలలో బోధించే మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ %ణతీ.ు%. శ్రీనివాస్ గారు, అకౌంట్స్ ఆఫీసర్ పడాల పవన్ గారు, తదితర విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి




## - విజయలక్ష్మి వెంకటేశ్వర్లు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 08 అక్షరం న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సింగరేణి సంస్థ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన విజయలక్ష్మివెంకటేశ్వర్లు, విశిష్ట అతిథులుగా హాజరైన సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, వెంకటలక్ష్మి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం కేక్ ను కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని మన పిల్లలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. మహిళతోనే మానవ మనుగడ అని, మహిళ సహకారం లేకపోతే ప్రగతి శూన్యం అన్నారు. భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే, ఉద్యోగినిగా సేవలందిస్తున్న మహిళలను అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లా లని కోరారు. సింగరేణి సంస్థ మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం నిర్వహిస్తున్న టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ లాంటి నైపుణాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని అన్నారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు జానపద, సినీ గీతాలతో చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ ఆటల పోటీలు, క్విజ్ పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. అలాగే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు హాజరై మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటి పర్సనల్ మేనేజర్లు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సంక్షేమాధికారి ప్రీతి, సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ కె.సుధాకర్, మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆకాశమే హద్దుగా ప్రతి మహిళ ఎదుగాలే



- మహిళా సాధికారితతోనే అభివృద్ధి సాధ్యం
- వీరనారీమణులను ఆదర్శంగా తీసుకోవాలి
- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 08 అక్షరం న్యూస్:** ప్రతి మహిళ ఆకాశమే హద్దుగా ఎదుగాలని మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ముందడుగు వేయాలన్నారు. ఆనాడు సావిత్రీబాయి పూలే గొప్ప ఆలోచనతో అక్షరజ్ఞానం నేర్చుకున్న ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కుటుంబ బాధ్యతల్లో విభిన్న పాత్రలుపోషించే మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈనాడు కల్పన చావ్లా అంతరిక్ష రోధసిలో పాల్గొని మహిళాలోకానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అంతేకాకుండా అట్టడుగువర్గాల కోసం సావిత్రీబాయిపూలే, దుర్గాబాయి దేశ్‌ముఖ్, చాకలి ఐలమ్మ, సరోజనీనాయుడు లాంటి ఎంతో మహిళలు వీరనారీమణులుగా నిలిచారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి మహిళ సాధికారిత సాధిస్తేనే రాష్ట్ర, దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయేరోజుల్లో మహిళలు ఉన్నతస్థాయిలో ఉండేలా కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గంలోని మహిళలకు ఈ సందర్భంగా ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుబాకాంక్షలు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

### - సెకరెటరీ సప్న




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది గ్రామస్థాయి నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలని మహిళను సమాజం ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సెకరెటరీ స్వప్న అన్నారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రటరీ స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని నిర్వహించి. అనంతరం కేక్ కట్ చేసి మల్టీపర్సెట్ ఉద్యోగి రాజమ్మకు వారి సేవలు గుర్తించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుగుణ, లావణ్య మల్లేశ్వరి, ఆశా, తులసి కారాబార్ సంధ్యారాణి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్)**


ఓదెల మండలం హరిపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మహిళలకు ఘనంగా సన్మానం చేసి అనంతరం సీట్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమైనది అని వారి శక్తి, త్యాగం, ప్రేమ, పట్టుదల మాకు స్ఫూర్తి అని కొనియాడారుప్రతి మహిళ గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం పొందే సమాజం కోసం పని చేస్తాం అని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహాలక్ష్మిలుగా తీర్చిదిద్దామని తెలిపారు గ్రామ ప్రజలు రైతులతో కలిసి మహిళలను ఘనంగా సన్మానించి సీట్ల పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో హరిపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ , నాయకులు గాజుల శివశంకర్ , అసరి పెద్ద ఎర్రయ్య , గుండేటి క్రిష్టస్వామి , అటెపల్లి మధు , మల్లయ్య , తుమ్మల మల్లయ్య , సదయ్య , బేరం శీను గుండేటి రాజమ్మ , పూదరి సరోజన , కాసారపు సరోజన ,రామ , లక్ష్మి ,అటెపల్లి సరమ్మ , లక్ష్మి సరమ్మా , ఐలి మంగమ్మ పాలకుర్తి సువర్ణ , గంధం సంధ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతి పొందిన ఏజిఎంకు సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 08 అక్షరం న్యూస్:** ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకట రమణకు ఏజిఎం గా పదోన్నతి పొందగా పలువురు శనివారం సన్మానించారు. గత రెండు రోజుల క్రితం ఆయనకు డీజీఎం నుండి పదోన్నతి లభించింది. ఈ కార్యక్రమంలో అస్సిటెంట్ మేనేజర్ కోల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం రామచందర్ రావు, సీనియర్ ఓవర్ మెన్ బత్తుల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పీవీరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 08(అక్షరం న్యూస్ )**

మహిళా దినోత్సవము సందర్భముగా హుస్నాబాద్ మార్కెట్ యార్డు నందు పని చేస్తున్న మహిళలను మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్,బంక చందు మరియు పాలక వర్గసభ్యులు శాలువాతో సత్కరించి సీట్ల పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో కార్యక్రమాలు చేసిందని ఉచిత బస్సు ప్రయాణము, గృహజ్యోతి 500 గ్యాస్ సిలిండర్ లాంటి కార్యక్రమాలను చేస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలని దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

## జిఎం కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెంటినరీ కాలనీ ఆర్జి-3 ఏరియా లోని జిఎం కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి ఆర్జి 3 బ్రాంచి సెక్రటరీ బెల్లం శీను ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా అధికారులకు,మహిళా క్లారికల్ సిబ్బందికి, మహిళా కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నార. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి హాజరై మహిళలలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్జి-3 జీఎం ఆఫీస్ లో మహిళల కోసం క్లెచ్ రూమ్, రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని మైన్స్ మీద కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. సింగరేణిలో కూడా మహిళలు అండర్ గ్రౌండ్ లో పనిచేస్తూ తమ ఉనికిని చాటుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ సెక్రటరీ, జిఎం కమిటీ మేంబర్ మల్లికా, సెంట్రల్ కమిటీ మెంబర్ జ్యోతి, సెంట్రల్ కమిటీ మెంబర్ లావణ్య,రమ్య రెడ్డి ,ఎస్టేట్ అధికారి శ్యామల,పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయురాలకు వ్యాసరచన మరియు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయురాలకు పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి సన్మాన%శీ% చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ రాము, పి ఈ టి భాగ్యలక్ష్మి, టీచర్స్ అనిషా , స్వాతి, ఇందిరా, కోమలత ,జ్యోతి, శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మల్యాలలో మహిళా దినోత్సవ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 8 అక్షరం న్యూస్:**
మండలంలోని మల్యాల గ్రామంలో శనివారం మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశ కార్యక్రమం నిర్వహించి అనంతరం మహిళలను శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి,అంగనవాడి టీచర్ కడారి సుమలత, మహిళా సంఘం సి ఏ లు మామిడి పద్మ, ఆశ వర్కర్ కంది స్వరూప, మహిళ సంఘాల అధ్యక్షులు అమరాజు తిరుమల, ఎండి మతీన,మరియు బొడ్డు తులసి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,కాసర్ల మల్లారెడ్డి, బసవత్తుల జ్ఞానేంద్రా చారి, పంజాల సురేష్, ఎరాబాటి రవి, కంది రాజబాబు, కాసర్ల రామచందర్ రెడ్డి,మామిడి శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా పారిశుద్ధ కార్మికులను సన్మానించిన బిజెపి నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 8 అక్షరం న్యూస్:**
మహిళా దినోత్సవ సందర్బంగా శనివారం మండల గ్రామపంచాయతీ మహిళా కార్మికులను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండాలని మహిళ వ్యక్తి కాదు శక్తి అని గ్రామ పంచాయతీలో మహిళలు నిరంతరం గ్రామ పంచాయతీ పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, జిల్లా కౌన్సిలింగ్ మెంబెర్ ఉప్పుల కుమార్, గాండ్ల రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులకు సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 8 అక్షరం న్యూస్:**
విధి నిర్వహణలో మగవారితో సమానంగా పాల్గొంటున్న మహిళా పోలీసులను శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ నీలిమ కానిస్టేబుళ్లు రజిని అఖిలను మాజీ సర్పంచులు మాదాసి సతీష్ ఓరుగంటి కొమురయ్య గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు మహిళా విద్య వైద్య క్రీడ రంగాలలో రాణించడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు

## బిచ్కుంద సీఐ కార్యాలయంలో మహిళ దినోత్సవం



**మద్నూర్ /మార్చ్ 08 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
బిచ్కుంద కేంద్రంలోని సీఐ కార్యాలయం లో మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగింది. శనివారం రోజున మార్చ్ 08 మహిళ దినోత్సవం సందర్భంగా సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్లు, మహిళ హెూమ్ గార్డులకు శాలువా, పుష్పగుచ్ఛం అందించి వారికి సీఐ నరేష్ అభినందించింది మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సీఐ నరేష్ మాట్లాడుతూ మహిళలు కూడా అన్ని రంగాలలో వారి యొక్క ప్రతిభ తో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినియులు పాఠశాల స్థాయిలో మంచిగా చదివి ఉన్నత స్థానాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలబడాలని కోరారు. పోలీస్ శాఖలలో కూడా మహిళ కానిస్టేబుల్లు నీతి నిజాయితీతో విధులు నిర్వహించడం జరుగుతుందని కొనియాడారు. ఆయా మండలాల ఎస్సైలు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొని మహిళ ఉద్యోగస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా వైద్య సిబ్బందికి సన్మానం

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 08:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా వైద్య సిబ్బందిని వైద్యాధికారి కమలహాసన్ ఆధ్వర్యంలో శనివారం వాలువాలతో సన్మానించి అనంతరం కేకు కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ ఓ రామ కిషన్,సూపర్వైజర్ సులోచన, విషువర్ధన్ రెడ్డి, పాండరి, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## జారండ్లో ఎన్టిపిసి అధికారి కాల్చివేత...

## రామగుండం ఉద్యోగులు అధికారుల నిరసన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



జారండ్లోని హజారీబాగ్ జిల్లాలోని హజారీబాగ్-బర్కాగావ్ రోడ్డులోని ఫటాహా చౌక్ సమీపంలో శనివారం ఉదయం ఎన్టిపిసి కెరెదారి బొగ్గ గనుల డిప్యూటీ జనరల్ మేనేజర్ కుమార్ గౌరవ్‌ను గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. గౌరవ్ తన హజారీబాగ్ నివాసం నుండి తన కార్యాలయానికి వెళుతుండగా ఉదయం 9:30 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. నివేదికల ప్రకారం, మోటార్ సైకిల్ పై వచ్చిన దుండగులు అతని ఎస్ యు వి కారును అడ్డగించి కాల్పులు జరిపారు. దాడి జరిగిన సమయంలో, గౌరవ్ వాహనం ముందు భాగంలో కూర్చుని ఉండగా, వెనుక భాగంలో మరో ఇద్దరు వ్యక్తులు కూర్చున్నారు.బాధితుడిని ఆరోగ్యమ్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యులు అతను అక్కడికి చేరుకునే లోపే మరణించినట్లు ప్రకటించారు. తరువాత అతని మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం సదర్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ ఎన్ టి పి స అధికారులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు, ఈ సంఘటనతో వారు కంపించిపోయారు. ఈ సంఘటన అనంతరం ఎన్ టి పి స వ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం అయ్యాయి. రామగుండం ఎన్ టి పి సి ల అధికారులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరింపజేశారు. ఈ సంఘటన తీవ్రంగా ఖండించారు. రామగుండం అధికారుల సంఘం నేతలు మహేందర్ నవనీత్ రాథోడ్ తదితరులు అంజలి ఘటించారు. కాగా ఈ సంఘటన రెండవది.

## రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

## ఘనంగా మహిళా దినోత్సవం

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చ్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకున శనివారం సాయంత్రం రామగుం డం నియోజకవర్గ డైనమిక్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ - మనాలి ఠాగూర్ ఆధ్వర్యంలో రామగుం డం నియోజకవర్గ ప్రజలందరితో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరైనారు...అనంతరం: మహిళలందరికీ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది ..మహిళలందరితో కేక్ కట్ చేసి తినిపించడం మొదటి మరియు రెండవ బహుమతి అందజేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి , గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బొమ్మక రాజేష్, డివిజన్ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్, అల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ సోషల్ మీడియా వారియర్ నంది వెంకటేష్, ఖలీల్ అధిక సంఖ్యలో రామగుండం నియోజకవర్గ మహిళలందరూ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ.. ఇంకా వేధింపులు ఆగడం లేదు



## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**జ్యోతి నగర్ఎ న్టిపిసి, మార్చి 8: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అయినప్పటికీ ఈ సమాజం నుంచి వేధింపులు తగ్గడం లేదని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శనివారం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్ ఆధ్వర్యంలో రామగుండం రెండవ డివిజన్ సిక్కువాడలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి నేతకాని మహార్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనుకయ్య తో కల్సి దుర్గం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేకు కట్ చేసి మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ. సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని.మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. స్వతంత్రానికి పూర్వం మహిళలకు పురుషులతో సమాన హక్కులు ఉండేవి కావనీ, కేవలం వంటింటికి మాత్రమే పరిమితం ఉండేదని తెలిపారు. స్వతంత్ర అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలకు కూడా పురుషులకు సమాన హక్కులు కల్పించేందుకు పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. అప్పటి ప్రభుత్వం హిందూ కోడ్ బిల్లును తిరస్కరించడంతో తన న్యాయశాఖ మంత్రి పదవిని అంబేద్కర్ తృణపాయంగా వదిలారని తెలిపారు. ఆ మహనీయుని కృషి వల్లనే ఇప్పుడు మహిళలకు ఈ మాత్రం అవకాశాలు వచ్చాయని తెలిపారు.. ఆ మహనీయుని మహిళలంతా గుర్తుపెట్టుకోవాలని వారి ఆశయాల కలుగునంగా పనిచేయాలని తెలిపారు . అంబేద్కర్ కృషి ఫలితమే మహిళా సాధికారత కోసం ఇప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నాయన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతి సంక్షేమ పథకం కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఇల్లాలు చదువు ఇంటికి వెళ్ళగనీ, మహిళలు విద్యావంతులుగా ఎదిగినప్పుడే తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తారని, తమ కుటుంబాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి.. ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలన్నారు. సమతా సైనిక్ దళ్ నాయకులు చందనగిరి శివ ప్రసాద్, రామటెంకి విశ్వనాథ్, నేతకాని సంఘం నాయకులు బండారి సాయి,బండారి లక్ష్మి, ముడిమడుగుల సరోజ, ఇందిరమ్మ కాలనీ మహిళ అధ్యక్షురాలు కవిత రెడ్డి,వసంత తిరుమల ,లత, స్వర్ణలత కమల్ కౌర్,చాందినీ కౌర్, లక్ష్మి కౌర్, జీద్ కౌర్ పాల్గొన్నారు.

## విశ్వభారతిలో మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళలు - మహారాణులు**






**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం విశ్వ భారతి ,నవోదయ , సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలు,ఆటలు ,పాటలు నిర్వహించి చివరన బహుమతుల ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా లేడీ టీచర్స్ అందరూ ఉత్సాహంగా పాల్గొని వారి సంతోషాన్ని పంచుకున్నారు . ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయినీలకు స్టార్ ఆఫ్ ది మంత్ అవార్డుతో పాటు , ?1000 గిఫ్ట్ ఇచ్చి మేనేజ్మెంట్ సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమాలు చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ , హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ ,ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ నోయల్ జోసెఫ్, మధుకర్, జగన్ ఆధ్వర్యంలో నిర్వహించగా వారి సతీమణులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఉపాధ్యాయినీలకు సంతోషాన్ని , ఉత్సాహాన్ని కలిగించారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా

# పనిచేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 8:**
స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయ దుందుభి మోగించి కాంగ్రెస్ సత్తా చాటాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండ, పడమటి గూడెం, ఫతేషాపూర్.ఇబ్రహీంపూర్, ఖిలాషాపూర్ గ్రామాలలో శనివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశాలలో ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రా %శీ%బాబు పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలని, అందులో భాగంగా ప్రతీ గ్రామంలో యువజన విభాగం, మహిళ కమిటీలు, సోషల్ మీడియా కమిటీలను ఎన్నుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్గా తీర్చిదిద్దుకోవచ్చునని, స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నాయకులు లింగాజీ, బొనాసి క్రాంతికుమార్, నామాల బుచ్చయ్య. లోనే శ్రావణ్ కుమార్, మహ్మద్ అబ్బాస్ మియా, జోగారెడ్డి, రాజ్ కుమార్, పోకల శ్రీనివాస్, షబ్బీర్ మియా, కావటిభాస్కర్, అంజిరెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్, నీలం యువరాజ్, రంగు రామకృష్ణ, గంగిడి లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ టి పి స విశ్రాంత ఉద్యోగుల సంఘం.. ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



**జ్యోతి నగర్ ఎన్టిపి సి మార్చి8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్ టి పి సి విశాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాలు సాయి సేవ సమితిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూరవిద్య ద్వారా టీచర్లుగా ఉద్యోగాలు సంపాదించిన శ్రీమతి శ్రీదేవి, అరుణ, అనురాధ, మంజిత, విజయలక్ష్మి మొదలగు వారిని సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఇతరులకు స్వయం ఉపాధి ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్న శ్రీమతి వరలక్ష్మిని సన్మానించడం జరిగింది. కార్పొరేటర్లుగా గతంలో విజయము సాధించిన శ్రీమతి కొలిపాక సుజాత మరియు కోలని కవితా రెడ్డి ను సత్కరించడం జరిగింది. అదేవిధంగా మహిళల కు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆవిర్భావం మరియు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు లింగ వివక్షత మరియు ఆర్థిక స్వాలంబన కొరకు, రాజ్యాధికారం, మరియు ఆరోగ్య సంరక్షణ కొరకు తక్షణము ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సమావేశంలో వక్తలు మాట్లాడడం జరిగింది. ఈ సమావేశానికి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆకుల రా%శీ%కిషన్ అధ్యక్షత వహించగా మాజీ కార్పొరేటర్లు కొలిపాక సుజాత , కొలని కవితా రెడ్డి మరియు సంఘ%శీ% కార్యవర్గ సభ్యులు తిరుమల సురేందర్ , చెప్యాల శ్రీపతి రావు, దూడ నల్ల పోచయ్య, హెచ్ వి గోపాల్ రెడ్డి మరియూ అధిక సంఖ్యలో మహిళలు , రేవా సభ్యులూ పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న హింసను అణిచివేతను అరికట్టాలి

**సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వంకై పోరాడుదాంలి**



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చ్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఎన్ టీ పీ సీ.లో సభ నిర్వహించారు. ఈ సభ లో లిప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ ఓదమ్మ, సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్.లి లు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా పోరాట దినం 114 సంవత్సరాలు అయినప్పటికీ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టడంలో మన ప్రభుత్వాలు విఫలమయ్యాయి.మద్యం, మత్తు పదార్థాలను అరికట్టకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టడం సాధ్యం కాదు అనే విషయాన్ని మర్చిపోయి మన ప్రభుత్వాలు మహిళా సాధికారత సాధిస్తాం అని జరుపుతున్నారని అదేవిధంగా మహిళల కు ఇంటిలో పని ప్రదేశాలలో రక్షణ లేకుండా పోతుందనీ. మహిళల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నాయని ఎన్నికలకు ముందు మహిళల కోసం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తానని, 2500/- ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేస్తామని పేర్కొన్నారని మహిళలకు విద్య ఉద్యోగం ఉపాధి అవకాశాలను అమలు చేయకుండా మద్యం మత్తు పదార్థాలను రూపు మాపకుండా మహిళా సాధికారత సాధిస్తామని చెప్తున్నటువంటి ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు.సమాజంలో సగబాగమైనటువంటి మహిళలకు చట్టసభలలో, విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలలో సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు.అందుకే మహిళలు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగశీల మహిళా సంఘం నాయకురాలు కల్వల పద్మ ,ఏ రజిత, టి.రామలక్ష్మి, బి శ్రీజ, తిప్పారపు అనిత, ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు స్వామి, బి బుచ్చయ్య. తదితరులు పాల్గొన్నారు

## బీజేపీతోనే మహిళలకు అవకాశాలు. ..

**- సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/మార్చి 8 (అక్షరంన్యూస్)**

పలవురు మహిళా మణులను తల్లాడ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు సన్మానించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా మహిళలను సన్మానించిన భారతీయ జనతా పార్టీ నాయకులు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు ఉన్నత స్థానాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవకాశాలు అందించారని, దీనిలో భాగంగానే ప్రాథమ మహిళ గా ఈ దేశంలోనే అత్యుత్తమ స్థానాన్ని రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ గారికిఅందజేశారని, కీలకమైన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్ కి అందించారని ఆయన అన్నారు. మరియు దేశ రాజధానిలో మహిళా ముఖ్యమంత్రి రేఖ గుప్తా గారికి స్థానాన్ని కల్పించిన ఘనత మోడీదే అని అన్నారు దేశంలోని మహిళలందరూ స్వయం ఉపాధి పొందాలని, రైతు కూలీలు కార్మికులు, వ్యాపారవేత్తలకు అనేక ప్రోత్సాహాలను భారతీయ జనతా పార్టీ అందించిందని ఆయన అన్నారు. మహిళలను ఉన్నత స్థానంలో చూడటమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వాంఛని, దానికోసం అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. స్త్రీలు ఆర్థిక స్వేచ్ఛను కలిగి ఉండాలని, ప్రతి స్త్రీ తన ఇంటిని ఎలా ఉంచుతుందో, తమ గ్రామంలోని కూడా మహిళలతో సంబంధాలు నేర్పుతూ , చేయి చేయి కలిపి ఆర్థికంగా ఉన్నత స్థానాల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు, ప్రభుత్వ స్త్రీఉద్యోగులు, కుటుంబాల కోసం కష్టపడిన పలువురు మహిళలకు శాలువాలు కప్పి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు గాదే కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, పెరిక కిరణ్ కుమార్, సమ్మెట రాంబాబు, చల్లా నరేష్, ఎల్లంకి సుధాకర్, వాడవల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. చాలెంజింగ్ వుమెన్ అవార్డ్స్... బహుకరణ

**జ్యోతినగర్ ఎన్టిపిసి మార్చ్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం లలిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు మెంటోలు శాలువాతో సత్కరించడం జరిగింది. . మహిళ రిటైర్డ్ ఎస్సై శారద... వసంత లక్ష్మి... చేతన సోనీ.. గోలి వాడచంద్రకళ.. టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ గడమల్లవరలక్ష్మి.. కవయిత్రిఅనుశ్రీ.. శ్రీదేవి.. కంకణాల మౌనిక.. కాసర్లరాజేశ్వరి.. వనిత. వారిని సత్కరించి వారిలో స్ఫూర్తి నింపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క సన్మాన గ్రహితను వారి మాటల్లోని కష్టసుఖాలను మరియు అనుభవాలను ఇలా ముందుకెళ్లాలి రాబోయే యువతకు ఒక ఆదర్శంగా నిలవాలని చెప్పారు .. ఫౌండేషన్ చైర్పర్సన్ లలిత శ్రీ మాట్లాడుతూ వీరందరూ ఒక్కొక్క రంగంలో చాలెంజింగ్ ఉందని గా ఉన్నారని.. వారందరినీ లలిత శ్రీ ఫౌండేషన్ ద్వారా సన్మానించుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని లలిత శ్రీ ఫౌండేషన్ చైర్పర్సన్ తెలిపారు..

## ఎన్టిపిసి రామగుండం తెలంగాణలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్ టి పి స మార్చ్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం - తెలంగాణ ఉద్యోగ అభివృద్ధి కేంద్రంలో ని మిలీనియం హాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభ మైంది. , తరువాత ఎన్టిపిసి గీత్తీ త్ యొక్క ఆత్మీయ ప్రదర్శన మరియు ప్రత్యేక కేక్ కట్ వేడుక జరిగింది.మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ డాక్టర్ అర్చన జామ్వాల్ ఒక అంతర్దృష్టితో కూడిన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ వేడుకలో మహిళా ఉద్యోగులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతతో నేరుగా పాల్గొనడానికి అవకాశం ఉన్న ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. ఆయన లేవనెత్తిన సమస్యలను ప్రస్తావించారు మరియు మహిళా శ్రామిక శక్తి యొక్క అంకిత భావం మరియు కృషిని ప్రశంసించారు, అందరూ శ్రేష్ఠత కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. సమంత ఉద్యోగుల భద్రత పట్ల ఎన్టిపిసి నిబద్ధతను మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడానికి అమలు చేయబడిన వివిధ చర్యలను కూడా నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు మొత్తం 51 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య హాజరైన వారిలో శ్రీ ఎ.కె. త్రిపాఠి, జి.ఎం (ఓ-ఎం) రామగుండం, శ్రీ ఎ.ఆర్. దాష్, జి.ఎం (ఓ%డ%ఎం) తెలంగాణ, హెచ్.ఓ. హెచ్.ఆర్, సీనియర్ హెచ్.ఆర్ అధికారులు మరియు ఇతర విశిష్ట అతిథులు ఉన్నారు. మహిళలను సమానంగా భావించే అవకాశం ఇలాంటి సందర్భాలలో జరుగుతుంది.





## నీ కష్టంలో మేముంటాం..

**టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**
**జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా..**
**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)**



తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావు బాధపడకు నీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, శెట్టి రజినీకాంత్, ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని అభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, శ్రీదర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, రవి, పానకాలరావు, ఆంతోటి శ్రీనివాస్, వెంకటరెడ్డి, కృష్ణారావు, నగేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, నల్లమోతు శ్రీనివాస్, శ్రీదర్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్త్రీ లేకపోతే సృష్టి లేదు... ప్రతి స్త్రీని గౌరవించాలి అడ్మిన్ డీసీపీ సి. రాజు

**పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం.**
**కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.**
**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీ ని గౌరవించాలి అని అడ్మిన్ డీసీపీ సి. రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా అడ్మిన్ రాజు మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అడ్మిన్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, సంపత్ ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హోం గార్డ్స్ పాల్గొన్నారు.



## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 8 (అక్షరంన్యూస్)**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యం లో డిస్ట్రిక్ట్ జీవిల్లీ కోఆర్డినేటర్ లయన్ కోటే సతీష్ ఆర్థికసహకారం తో అందించిన డయాబెటిక్ కిట్ ద్వారా 20 మందికి డయాబెటిక్ పరీక్షలు చేయగా దానిలో 6 గురిని డయాబెటిక్ ఉన్నట్టు నిర్ధారించటం జరిగింది వారిని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ డిస్టిక్ ట్రెజరర్ తూములూరి మురళీధర్ రెడ్డి జివిస్ట కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, డిజివిస్ట లగడపాటి ప్రభాకరరావు, జిసి ఉండ్రు వరలక్ష్మి, జిసి చిలుకూరి రామకృష్ణ, గంగవరపు కిషన్ సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ పుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 8 (అక్షరంన్యూస్)**

తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కటికి కృష్ణవేణి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళ నాయకులు మాట్లాడుతూ నేటి సమాజంలో మార్పు కోసం శ్రమించిన ప్రతి మహిళ ఎన్నో విజయాలు సాధించి స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అన్ని రంగాలలో పురోగతిని సాధించాలని మహిళలు స్వయం సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని కోరుకుంటూ తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ తరఫున అందరికీ మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కటికి కృష్ణవేణి తన తోటి సోదరి మణులందరికీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోట్టేటి సంధ్యారాణి, రూప్సీ, నాగమణి శీలం, కుమారి, స్వరూప, పద్మ, రమాదేవి, గోవిందు విజయలక్ష్మి, వేమిరెడ్డి రామ తులసి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి.1 ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



అంతర్జాతీయ వుహిళా దినోత్సవమును పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి , రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో. శనివారం ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శ్రీమతి శారద బలరాం మరియు ఆర్జీ.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ , ఆర్జీ.1 సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి డి.అనిత లలిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్త్రీ అంటే ఒక తల్లిగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, వదినగా, అత్తగా, పిన్నిగా ! ఇలా.. రకరకాల పోషించుతూ.. సమన్వయముతో తనదైన శైలిలో సమయంతో పరుగులు తీస్తూ.. అందరికీ కావలసినవి సకాలంలో అందిస్తూ... అక్షయపాత్రలా అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీ కి స్త్రీమూర్తులందరికీ వందనం తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళా కష్ట పడి ఉన్నత స్థానాలు అధిరోహించాలని. ప్రస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, కలెక్టర్ లు, ఐ.పి.ఎస్, డాక్టర్ లు, లాయర్ లు గా ఎదగాలని అన్నారు. ప్రతి ఒక్క మహిళా ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని తదనుగుణంగా కష్ట పడి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.ప్రస్తుతం పోలీస్, బ్యాంక్స్, రైల్వే, గౌవర్నమెంట్ ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలలో చైతన్యం వచ్చిందని మును ముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమములో వెలియయిని సెంట్రల్ సెక్రటరీ సేవా స్వామి, సి.ఎం.ఓ.ఐ ప్రెసిడెంట్ బి.మల్లేశం, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పి.ఓ హన్మంతరావు, శ్రావణ్ కుమార్, సేవా సెక్రటరీ శ్రీమతి శిరీష చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ శ్రీమతి బీనా సింగ్, శ్రీమతి సోనాలి భైద్య, శ్రీమతి లక్ష్మీ శిరీష, కో-ఆర్డినేటర్లు తిరుపతి, రవి కుమార్ మరియు సేవా శిక్షకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 8/అక్షరం న్యూస్:అంతర్జాతీయ మహిళా ది నోత్సవం సందర్భంగా శనివారం మండలం లోని ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో కాం గ్రెస్ పార్టీ మండల మహిళాఅధ్యక్షులురా లు వాసవి గౌడ్ పట్టణఅధ్యక్షురాలుస్వరూ పల ఆధ్వర్యంలో ఘనంగామహిళ దినోత్స వ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈసందర్భంగాకాంగ్రెస్ పార్టీ మండల మహి ళాఅధ్యక్షురాలువాసవి గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఉదయం11:00 గంటల నుండి మ ధ్యాహ్నం 3గంటలవరకుఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రా మాల మహిళకాంగ్రెస్ పార్టీఅధ్యక్షురాలతో పాటు వివిధ మండలాల అధ్యక్షురాలకు స న్మాన కార్యక్రమంఏర్పాటుచేయడం జరిగిం దని అనంతరంకార్యక్రమానికిహాజరైన కాం గ్రెస్ పార్టీ మహిళాకార్యకర్తలందరికీ భోజన ఏర్పాట్లను చేసామని తెలిపారు ఈ కార్య క్రమంలోఎల్లారెడ్డి మండల ఏఎంసి చైర్మన్ రజితవెంకట్రామిరెడ్డి మహిళా జిల్లా జనర ల్ సెక్రెటరీ అరుణ 8మండలాల మహిళ అ ధ్యక్షురాలతో పాటు యూత్ అధ్యక్షులు స ర్దార్ సంతోష్ సత్యం వెంకటరెడ్డి తదితరు లు పాల్గొన్నారు

## వరి పంట పొలాల పరిశీలన



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 8/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని వెం కటపూర్ శివారులో వరిపంటపొలాలను ఏ ఈ ఓ రాజాగౌడ్ శనివారం రైతులతో కలిసి సందర్శించారుఈ సందర్భంగాఆయన వరి పంటలో కాండంతొలిచే పురుగు పాము పొ డతెగులను గుర్తించారు కాండం తొలిచే పు రుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 300 గ్రాములు ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని పాము పొడ తె గులునివారణకు ప్రాపికొనజోల్ ఒక ఎకరా నికి 200 ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు ఆయన తోపాటు సంగోజిపేట లక్ష్మణ్ పంతులు మ హేందర్ కంచుమల్లె మహేందర్ మంద్రు సా యిలు తదితరులు ఉన్నారు

## డిఎస్ పి జోహార్ లాల్ ని నివాళిఅర్పించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బానోత్ మదన్ లాల్ సోదరుడు జోహార్ లాల్ భౌతికాయాన్ని రఘునాథ్ పాలెం మండలం వీర్లపూడి గ్రామం లో నివాళిఅర్పించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

## వీల్ చైర్ క్రికెట్ జాతీయ టోర్ని గెలిచిన క్రీడాకారులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అభినందన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8( అక్షరంన్యూస్)

ఖమ్మం:నేషనల్ వీల్ చైర్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఈనెల 5వ తేదీన ఒడిశాలో జరగగా.. మంచి క్రీడా ప్రతిభ చాటి జట్టును విజేతగా నిలపడంలో భాగస్వాములైన జిల్లా వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అభినందించారు. జిల్లాకు చెందిన ఎస్ కే. సమీరుద్దీన్, బండి రాము, జె. సురేష్, హైదరాబాద్ కు చెందిన రమావత్ కోటేశ్వర్, మహమ్మద్ సమీ లతో కలిసి తాము గెలిచిన ట్రోఫీని ఎంపీ గారికి చూపించగా.. ఈ సందర్భంగా వారందరినీ సత్కరించారు. ఎంతో పట్టుదలతో జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభను చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ లో తెలంగాణ ఎంపీల సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలపై చర్చించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**కేంద్రం.. పెండింగ్ అంశాలను పరిష్కరించాలని పార్లమెంటులో గళం విప్పుతామన్న రామ సహాయం**




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి శనివారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ఎంపీల సమావేశంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. మొత్తం 28 అంశాలపై చర్చలు జరిగి ప్రతిపాదనలు రూపొందించగా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన కీలక అంశాలపై రఘురాం రెడ్డి ప్రస్తావన తెచ్చారు.

అందులో కొన్ని ఇలా..

పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలి. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా( ఏఏఐ ) ప్రత్యేక బృందం సర్వే కూడా పూర్తయినందున.. తదుపరి చర్యలు చేపట్టాలి.పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చాలి. డోర్నకల్ నుంచి మిర్యాలగూడ ( జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్మెంట్ పున: పరిశీలించాలి. ప్రత్యామ్నాయంగా డోర్నకల్ – వెన్నారం, మన్నెగూడెం.. మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్మెంట్ మంజూరు చేయాలి. ఉభయ జిల్లాల్లో చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే, కోదాడ– ఖమ్మం హైవేలకు సంబంధించి గతంలో సూచించిన సమస్యలు పరిష్కరించాలి. ఎన్ హెచ్ 65 జగ్గయ్యపేట వయా వైరా నుంచి కొత్తగూడెం వరకు జాతీయ రహదారిగా ప్రకటన చేయాలి. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న మేరకు బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. వెనుకబడిన, ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు, రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని ఆయన కోరారు.

## మహిళా పోలీసుల సేవలు అద్భుతం

**సీఐ: రవీందర్ నాయక్**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ మార్చ్8/ అక్షరం న్యూస్: పోలీస్ శాఖలో మహిళా పోలీసుల సేవలు అద్భుతంగా ఉన్నాయని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని పుర స్కరించుకుని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లోఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో మహిళా దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలో నిమూడుపోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వ హిస్తున్న మహిళా సిబ్బందిని సిఐ రవీందర్ నాయక్ ఎస్ఐ బొజ్జ మహేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట ఎస్సై మల్లారెడ్డి లింగంపేట ఎ స్సై వెంకట్రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నా రు.

## చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి ....

**చేనేత, జౌళి శాఖ ఏడి విజయలక్ష్మి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజి (%××ను%) హైదరాబాదు నందు నూతనంగా మంజూరు కాబడిన చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో 2025–26 సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం 60 సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కోర్సు ఆరు సెమిస్టర్లతో 3 సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉంటుందని, ఈ కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై, 2025 జూలై 1 నాటికి బి.సి., జనరల్ కేటగిరిలకు 23 సంవత్సరాలు, షెడ్యూల్ కులాలు, తెగల వారికి 25 సంవత్సరాల వయస్సు వరకు ఉండాలని తెలిపారు.. కోర్సు చదువుటకు ఆసక్తి, అర్హత గల జిల్లాలోని అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు హిమజా కుమార్, ఓ.ఎస్.డి, సెల్ నెంబర్. 9030079242 నందు సంప్రదించాలని సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నారీ శక్తికి వందనం..

**శ్రీ బాలాజీ ఎస్టేట్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

శ్రమ తత్వంతో పని చేస్తున్న నారీ శక్తికి వందనమని శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. శనివారం శ్రీ బాలాజీ ఎస్టేట్ కార్యాలయ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడవారు తమ కుటుంబ చక్కదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో నిజమైన వాస్తు శిల్పి స్త్రీ అని ఆకాంక్షించారు. స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, అసలు సృష్టి లేదన్నారు. తల్లిగా, భార్యగా సోదరిగా, కూతురిగా జీవితంలో ప్రతి దశలో మగవారిని నడిపించేది మహిళా శక్తినేనని తెలిపారు. స్త్రీ మూర్తికి భూదేవికి ఉన్నంత ఓర్పు ఉంటుందన్నారు. ప్రతి మగవారి విజయం వెనక స్త్రీ శక్తి ఉందని ఆకాంక్షించారు. నేటి సమాజంలో ఉద్యోగంలో, ఉపాధిలో,వాణిజ్య కార్యకలాపాల్లో మగవారిని వెనక్కి నెట్టి ముందుకు దూసుకెళ్తున్నారని తెలిపారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం,చదవునిద్దాం, బ్రతుకునిద్దాం అని నినందించారు. ప్రతి ఒక్కరు మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, ఆఫీసు ఇంచార్జ్ పోగుల రవి కుమార్,మార్కెటింగ్ డైరెక్టర్ల కుటుంబ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

- రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
- జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం చేపట్టిన జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10 వేల 500 కేసులు పరిష్కరించినట్లు, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్ లో 12 వేల కేసులు పరిష్కారానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు, భాగస్వాములం దరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ పురస్కరించుకుని జిల్లాలోని కోర్టుల్లో 9 లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ కేసులకు సంబంధించి ప్రమాదంలో భర్త మరణించిన వసంత కు 14 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, ఉషారాణి–శివ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె. ఉమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జి ఉషశ్రీ అధ్యక్షులు పి సుధారాణి కార్యదర్శి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఉద్యోగ సంఘాలలో కూడా మహిళలు పాల్గొంటున్నారని గెజిటెడ్ విభాగంలో మహిళ విభాగం ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసినందుకు మహిళా విభాగ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనేక క్రీడ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా పాల్గొని ఉత్సాహంగా ఆటలు ఆడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి శ్రీజ అడిషనల్ కలెక్టర్ ఖమ్మం జిల్లా పాల్గొన్నారు మహిళా మణులలో ఉత్తేజం నింపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ మహిళా గెజిటెడ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు ఖమ్మం జిల్లా పరిపాలన నిర్వహణలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉందని రాష్ట్రంలోని అతిపెద్ద జిల్లాలోని రెండవ జిల్లాగా ఖమ్మం జిల్లా మహిళలు పరిపాలనలో తమదైన పాత్రతో ముందుకు పోతున్నారని అభినందించారు వారు నిరంతరం కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ కూడా ఉద్యోగ బాధ్యతలలో కూడా ముందున్నారని రాబోయే తరాలకు మహిళా అధికారులు మార్గదర్శకులుగా ఉండి వారిని ముందుకు నడిపించాలని రాబోయే తరానికి నేటి మహిళలు ఆదర్శంగా ఉండాలని అన్ని రంగాలలో కూడా ముందుకు వెళ్తున్నారని మహిళలు వెనకడుగు వేయవద్దని తమ పని చేస్తున్న కార్యాలయాలలో కూడా ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు నేటి మహిళ యువత చాలా చిన్న వయసులోనే ఉద్యోగాలు సాధిస్తున్నారని వారిని అభినందించారు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ అభినందించారు



22 విభాగాలలో నిర్వహించిన క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విజేతలకు ప్రధానం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా ట్రెజరర్ రమేష్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ మహిళా కార్యదర్శి పి సుధారాణి జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ బాబు రత్నాకర్, జి రమేష్, వెటర్నరీ వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ బాబు జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, శ్రీనివాస రావు , కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య , కార్యదర్శి మహేష్ , ప్రసాద్ అధ్యక్షులు సునీల్ రెడ్డి , కార్యదర్శి పుల్లయ్య , యూటీఎఫ్ రంజాన్ , దేవరకొండ సైదులు , ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ , కొణిదెన శ్రీనివాస్ కార్యదర్శి ,పి ఆర్ టి యు అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు , కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి వీరస్వామి , జహీరుద్దీన్, డాక్టర్ సైదులు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, మోహన్, కృష్ణార్జున రావు, బాలాజీ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణశ్రీ, అరుణకుమారి, వై మంజుల, నాగేంద్ర కుమారి, శారద, డాక్టర్ సుజాత, హిమ సమీరా, ప్రమీల , వాసవి రాణి, రాజ్యలక్ష్మి , శైలజ, లావణ్య, లలిత, అరుణ, రమాదేవి, విజయ్ కుమారి, షాహినా బేగం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్షులు కాంపాటి వెంకటరమణ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య టీఎన్జీవో నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆధ్వర్యంలో కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించాలి ..

- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య
- మహిళా రైతులు ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలి ..
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 8 (అక్షరంన్యూస్)

వైరా:- ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య అన్నారు. శనివారం వైరా ఠాగూర్ కాలేజీ లో రైతు మహిళా నాయకురాలు,మాజీ ఎంపిపి బొంతు సమత అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా మహిళా రైతు సదస్సు లో ముఖ్య అతిథిగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో అనేక మార్పులు జరుగుతున్నాయి అని అన్నారు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనసరించకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని, వాతావరణ మార్పులు కు అనుగుణంగా పంటలు సాగు చేయాల్సి అవసరం ఉందని అన్నారు.సన్న చిన్న కారు రైతులు, కౌలు రైతుల సాగు లో కుటుంబ సభ్యులు శ్రమ ఎక్కువగా ఉంటుంది అని అన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను సాగుకు దురుము చేస్తున్నాయి అన్నారు, కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగం కు నిధులు కేటాయింపులు తగ్గించి కోత పెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించారని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని, దేశం లో 2014 నుంచి 2022 వరకు 1 లక్ష నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు, ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో రోజు రోజుకు ముగ్గురు, నాలుగురు రైతులు ఆత్మహత్యలు వార్తలు వస్తున్నాయి అని అన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు కు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతు ఉద్యమం లో మహిళా రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. వంద సంవత్సరాల క్రితమే క్లారా జెట్కిన్, రోసా లగ్జెంబర్గ్ శ్రామిక మహిళా హక్కుల కోసం పోరాట ఫలితంగా శ్రామిక మహిళా చట్టాలు రూపొందాయి అని అన్నారు. శ్రామిక మహిళా దినోత్సవం ను పోరాట దినోత్సవం గా కాకుండా సాధారణ ఉత్సవాలు స్తాయి కి పెట్టుబడిదారులు,పాలక వర్గం తీసుకుని వచ్చింది అన్నారు. ప్రపంచంలో అని ముఖ్యమైన పోరాటాల్లో మహిళాల భాగస్వామ్యం లేకుండా విజయవంతం కాలేదని, రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం రైతు ఉద్యమం లో మహిళా పాత్ర ఉండాలని అన్నారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షులు మాదినేని రమేష్ మహిళా రైతు సమన్వయ కమిటీ నాయకులు శీలం పకిరమ్మ, గుడ్డూరు ఉమ, నర్వనేని పద్మావతి,చింత నిప్పు సులోచన, గాలి అరుణ,మాజీ సర్పంచ్ దొడ్డపనేని జ్యోతి, మాజీ ఎంపిటిసి కిలారు లక్ష్మి, చింత నిప్పు ఉషా, రాధా,జయ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, చింత నిప్పు చలపతిరావు, కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, దొడ్లపనేని కృష్ణార్జన్ రావు, మల్లెంపాటి రామారావు యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు, మాడపాటి రాజేష్, కామినేని రవి, కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# పార్క్ స్థలాన్ని కాపాడండి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరిన భవాని కాలనీ వాసులు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 08 / అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీలో పార్కు స్థలం కబ్జా కోరల్లో చిక్కుకుందని కాలనీవాసులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఈ మేరకు మంత్రిని వారు మర్యాదపూర్వకంగా కలిసి పార్కు స్థలం వివాదాన్ని వివరించారు. ఈ మేరకు స్పందించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను వివరణ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా కాలనీలలో పార్కులు వాటర్ ట్యాంక్ కమ్యూనిటీ హాల్ కోసం గతంలో వెంచర్ వేసిన సమయంలోనే స్థలం కేటాయించినట్లు గుర్తు చేశారు. అయితే ఈ స్థలంపై కన్నేసిన ఓ వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి అమ్మినట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పార్కు స్థలం లేకుండా పోతుందని వారు ఆవేదన చెందారు. ఈ మేరకు స్పందించిన మంత్రి చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు.

# బాధితురాలి వద్దకు వెళ్ళి వాంగ్మూలం నమోదు చేసిన న్యాయమూర్తి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 8/అక్షరంన్యూస్: న్యాయస్థానాల్లో సాధార ణంగా సాక్షులు బాధితులు తమ వాంగ్మూ లాన్ని కోర్టులోని బోనులో నిలబడి చెప్పా ల్సి ఉంటుంది దీనికి భిన్నంగా జాతీయ లో క్ అదాలథ్ లో భాగంగా శనివారం కామా రెడ్డి జిల్లాకోర్టులో అదనపు జూనియర్ న్యా యమూర్తి దీక్షబట్టు ఒక కేసులో స్వయంగా బాధితురాలి వద్దకు నడుచుకుంటూ వెళ్లి బాధితురాలి వివరాలను తెలుసుకున్నారు వివరాల ప్రకారం గతనెల టెక్రియల్ బైపాస్ వద్ద హర్యానాకు చెందినలారీఆర్టీసీబస్సు నుడీకొట్టగాబస్సులో ప్రయాణిస్తున్న ప్రయా ణికురాలు స్వప్న కాలువిరిగింది ఈ కేసు వి షయంలో డ్రైవర్ ప్రయాణికురాలి మధ్య రాజీ కుదరడంతో లోక్ అదాలత్ లో ఈ కే సును ఇరువురి రాజీతో కేసును కొట్టివేస్తు న్నట్లు జడ్జి దీక్ష భట్టు తెలిపారు ఈకార్యక్ర మంలోబెంచ్ మెంబర్లున్యాయవాదులు జ డల రజనీకాంత్ వేణుప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలు బిఆర్ఎస్ పాలనలను కోరుకుంటున్నారు

**యువ నాయకుడు కార్తీక్ రెడ్డి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 08 / అక్షరం న్యూస్ :

ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పార్టీ పాలన కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం బల్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పాలన మోసాలను గుర్తిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయిన అందువల్లనే తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తిరిగి గెలుపొందడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో గాజుల చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, శ్రావణ్, రాంబాబు, నాగరాజ్, సుభాని, బాలాజీ, నరేష్, మహేష్ గౌడ్, రామ్ కుమార్,రాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్.నాగరాజ్, నాయకులు గంగని రవికుమార్, మహేష్, శాంతకుమార్, రాజకుమార్, శాంతిబాయ్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేసీఆర్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను పంపిణీ చేయనున్న యువ నాయకుడు కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 08 / అక్షరం న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ నాయకులు ఉపేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కేసీఆర్ ట్రోఫీ నిర్వహించారు. మార్చి 1వ తేదీన యువ నాయకులు కార్తీక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్ లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. అందులో భాగంగా వారికి ఆదివారం ఉదయం 10 గంటలకు మణికొండ పైప్ లైన్ రోడ్డులో దిలీప్ సూపర్ మార్కెట్ పై గల 4 అంతస్తులో బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహమ్మద్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాల, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డిల ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# వైరాలో జరిగే రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...

**కొండపర్తి గోవిందరావు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 8 (అక్షరంన్యూస్)

భారతదేశంలో వ్యవసాయ రంగం ఎప్పుడు ఎన్నడు లేని విధంగా సంక్షోభంలో ఉంది అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు అన్నారు శనివారం వైరాలో సిపిఐ కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ చేసిన అనంతరం గోవిందరావు మాట్లాడుతూ రైతంగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో అనుసరించవలసిన విధివిధానాల కోసం పోరాటాల రూపకల్పనకు ఖమ్మం జిల్లాలో అన్ని రకాల పంటలకు అనువైన కేంద్రంగా ఉన్న వైరాలో కమ్మవారి కల్యాణ మండపము నందు ఈనెల 20న తెలంగాణ రైతు సంఘం 21 జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పాలకుల విధివిధానాల వల్ల వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని ,ఆరుగాలం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం నష్టాల బారిన రైతులు కొట్టుమిట్టాడుతున్నారని, ఆత్మహత్యలు చేసుకోనే పరిస్థితి ఏర్పడిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ యర్రబాబు, మండల కార్యదర్శి యమాల గోపాలరావు, గారపాటి అశోక్ షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి.. సీతారాం దూళిపాళ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 08 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలను వేధిస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ తెలిపారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని బాపిస్టు చర్చ్ వీకర్ సెక్షన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీ పోచమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో పర్యటించి గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా స్థానికంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పందెంవాగులో దుర్గంధంతో ఇబ్బంది కావడమే కాకుండా దోమల విజృంభన విపరీతంగా పెరిగిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నట్లు వివరించారు. వేసవి నేపథ్యంలో నీటి సమస్య తీవ్రమవుతుందని, దానికి పరిష్కారం చూపాలని అన్నారు. ఈ మేరకు 6 ఇంచిల పైప్ లైన్ వేసి దాంతో పాటు డ్రైనేజీ లైన్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నట్లు వివరించారు. సాధ్యమైనంత త్వరగా సంబంధిత అధికారులు ఆయా సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భానుచందర్, శ్రీనాథ్, మోహనకృష్ణలు, బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, సీనియర్ నాయకులు సంఘం శ్రీకాంత్, ఉపేందర్నాథ్ రెడ్డి, మాల్యాద్రి నాయుడు, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్, సుమనళిని, రమణ మూర్తి, కందాడ ప్రవీణ్, బొడ్డు శ్రీధర్, దుర్గేష్, హరి, బిందు లతో పాటు స్థానిక నాయకులు పెంటారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వం కావాలి..

**రిటైర్డ్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్ఆర్ ఎం. ప్రొఫెసర్ వి. శోభ**



వరంగల్ జిల్లా, మార్చి 8 (అక్షరంన్యూస్)

శనివారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావుఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని "లింగ సమానత్వం-అభివృద్ధి" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్.వి. శోభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో సాధికారత సాధించాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వాలు సహకరించాలని తద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. మరీ ముఖ్యంగా మహిళలు ఉన్నత విద్యలో ముందుకు రావడం ద్వారా కుటుంబం సమాజం బలోపేతం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా ఒలిపిక్స్ లో పతకం సాధించిన రీసెర్చ్ స్కాలర్ డి. రమాదేవిను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్.మామిడి లింగయ్య, డా. చీకటి శ్రీను, డా.బండి శ్రీను, డా.మోహన్ పరిశోధక విద్యార్థులు విభాగం పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జటాధరలో సోనాక్షి సిన్హా



తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీ కపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అలరించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్దమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.


## సినిమాలకు రాకపోయి ఉంటే.. రాజకీయాల్లోకి వచ్చేవాడిని : కిరణ్ అబ్బవరం



తాను నటుడిని కాకపోయి ఉంటే పాలిటిక్స్‌లోకి వెళ్లేవాడినని తెలిపాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌కి సంబంధించి వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు కిరణ్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తన జీవితంలోని ఆసక్తికర విషయాలను కూడా కిరణ్ తాజాగా పంచుకున్నాడు. సినిమాలకు రాకముందు జీవితంలో ఎదోకటి పెద్దగా సాధించాలనే కోరిక ఎప్పుడు ఉండేది. అందులో భాగంగానే హీరో అవ్వాలి అనుకున్నాను. అయితే నాకు రాజకీయాలు అంటే చాలా ఇష్టం. రాయాలసీమకి చెందిన వ్యక్తిగా రాజకీయాలను చిన్ననాటి నుంచి దగ్గరిగా చూశాను. ఒకవేళ నేను సినిమా హీరో కాకపోయి ఉంటే ఖచ్చితంగా రాజకీయాల్లోకి వెళ్లేవాడిని. మంచి చెడుని పక్కనపెట్టి ప్రజలతో కలవడం నాకు ఇష్టం. దాని వల్లనే నాకు రాజకీయాలపై ఆసక్తి పెరిగింది. అలాగే భవిష్యత్తులో నేను వ్యాపార రంగంలో కూడా అడుగు పెట్టాలని ప్లాన్ చేస్తున్నాను. ప్రత్యేకంగా, రాయలసీమ స్టైల్‌లోని ఆహారాన్ని అందరికీ అందించాలని కోరుకుంటున్నా. దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పుడు చేస్తున్నాను, త్వరలోనే దాన్ని ప్రకటించనున్నాను అని కిరణ్ అబ్బవరం తెలిపారు.

## పరిస్థితుల ప్రభావం అలా తప్పదు

- విడాకులపై స్పందించిన నిహారిక



మెగా బ్రదర్ నాగబాబు ముద్దు ల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు యాంకర్‌గా ఇండస్ట్రీకి వచ్చి ఆ తర్వాత హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది.అయితే నిహారికకి ఒక్క సినిమా కూడా మంచి హిట్ అందించలేకపోయింది. ఇక నటిగా మంచి గుర్తింపు రావడం లేదని భావించిన నిహారిక నిర్మాతగా సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ మధ్య కమిటీ కుర్రాళ్లు అనే సినిమా చేయగా, ఈ మూవీ సూపర్ హిట్ అయింది. దీంతో ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నిర్మాతగా మరి సినిమాలను కూడా నిర్మించాలని నిహారిక భావిస్తుంది. అయితే నిహారిక సినీ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి అయిన జొన్నలగడ్డ వెంకట చైతన్య అనే కుర్రాడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి పెళ్లి డెస్టినేషన్ వెడ్డింగ్ పద్దతిలో చాలా అట్టహాసంగా జరిగింది. అయితే వీరి పైవాహిక జీవితం రెండేళ్లకే ముగిసిపోయిందని చెప్పాలి. పెళ్లైన రెండు సంవత్సరాలకి విడాకులు తీసుకుని ఎవరి దారులు వారు చూసుకున్నారు. విడాకుల ప్రకటన తర్వాత వీరి విడాకులకి కారణం ఏమై ఉంటుందా అని పలువురు పలు రకాల చర్చలు జరిపారు. అయితే విడాకులు తీసుకున్న అనంతరం నిహారిక తిరిగి సినిమా ఇండస్ట్రీలో బిజీగా గడుపుతుంది. హీరోయిన్‌గా మంచి హిట్ కొట్టాలనే కసితో ఉంది. తాజాగా నిహారిక తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ అమ్మాయికైన బాధాకరమైన అనుభవం అంటూ నిహారిక స్పష్టం చేసింది. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎవరు కూడా విడాకుల గురించి ఆలోచించరు. కొన్ని సార్లు కొన్ని పరిమాణాలు వేరుగా ఉండడం, పరిస్థితులు అదుపు తప్పడం వలన కష్టమైన నిర్ణయాలు తీసుకోవల్సి ఉంటుంది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉందని నిహారిక పేర్కొంది. గతంలో చాలా సందర్భాల్లో విడాకుల గురించి స్పందించడానికి ఇష్టపడని నిహారిక ఇప్పుడు మాత్రం భిన్నంగా కామెంట్స్ చేసింది. ఇక నిహారిక వయస్సు 31 ఏళ్లు అని తెలుస్తుండగా, ఆమె త్వరలో రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది.

# కేంద్ర రైల్వే మంత్రి కి మంత్రి తుమ్మల లేఖ..

- హైదరాబాద్ లో మంత్రి కోమటిరెడ్డిచే లేఖ అందచేత ..
- పాండురంగాపురం - మల్కాన్‌గిరి రైల్వే లైన్ మంజూరు పట్ల తుమ్మల కృతజ్ఞతలు..
- సారపాక (భద్రాచలం) వరకు తక్షణమే నిర్మాణం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కోరిన తుమ్మల..
- సత్తుపల్లి-కొవ్వూరు, పెనుబల్లి-కొండపల్లి రైల్వే ప్రాజెక్టుల మంజూరు చేయాలని లేఖ.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కు శనివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఆ లేఖను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత కేంద్రమంత్రికి అందజేశారు. ఇటీవల రాసిన లేక స్పందించి పాండురంగాపురం – మల్కాన్‌గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కి మంత్రి తుమ్మల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ రైల్వే మార్గాన్ని సారపాక (భద్రాచలం) వరకు



త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలయితే భద్రాచలానికి తరలి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం లభిస్తుందని, యాత్రికుల సంఖ్య పెరిగే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు.గోదావరి నదిపై నిర్మించాల్సిన రైల్వే బ్రిడ్జి పనులను కూడా వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు.

ముందుగా సారపాక వరకు రైల్వే లైన్‌ను పూర్తిచేస్తే, భక్తులు రైలు మార్గంలో సారపాక చేరుకుని, అక్కడి నుంచి బస్సులు మరియు ఇతర రవాణా సదుపాయాల ద్వారా భద్రాచలానికి చేరుకునే వీలుంటుందని వివరించారు.ఈ సందర్భంగా, సత్తుపల్లి – కొవ్వూరు మరియు పెనుబల్లి (ఖమ్మం) – కొండపల్లి (అమరావతి) వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా కోరారు. ఈ రైల్వే లైన్తో రెండు తెలుగు రాష్ట్రాలకు మరింత రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తుందని వాణిజ్య విస్తరణకు ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అలాగే ఇరురాష్ట్రాలకు విద్య వైద్య రంగాలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయన్నారు.

## దారిదోపిడికి పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు

- ముగ్గురి అరెస్ట్, మరొకరి పరారీ
- రూ.18 లక్షలు స్వాధీనం

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 08 / అక్షరం న్యూస్ :

దారి దోపిడీ ముఠా సభ్యులను మైలార్ దేవ్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.18 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో డిసిపి శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. రాఘవేంద్ర కాలనీకి చెందిన జితేందర్ బజాజ్ రూ.20 లక్షలను ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్తుండగా నలుగురు ముఠా సభ్యులు బైక్ను కారుతో ఢీ కొట్టి ఎత్తుకెళ్లారు. అక్కడి నుంచి నేరుగా ఆదిలాబాద్ మహారాష్ట్ర మీదుగా రాజస్థాన్కు పరారయ్యారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో నిందితుల వివరాలను గుర్తించారు. నిందితులు సచిన్, సీతారాం స్వామి, హేమంత్ శర్మ, మరొకరు దారి దోపిడీలో పాల్పడినట్లు గుర్తించారు. ఈ మేరకు సచిన్, సీతారాం, హేమంతులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. మరొకరు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సచిన్ స్వామి గతంలో జితేందర్ బజాజ్ కు చెందిన ఎస్ఆర్ఎం ప్రోడక్ట్ పరిశ్రమలో పనిచేశారని, ప్రస్తుతం ప్రశాంత్ పనిచేస్తున్నట్లు వివరించారు. మరొకరి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## సమాజంలో మహిళా పాత్ర ఎంతో కీలకము

- గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 08 / అక్షరం న్యూస్ :

సమాజంలో మహిళ పాత్ర ఎంతో కీలకమైందని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీలో పనిచేసే మహిళా సిబ్బందిని సన్మానించారు. అనంతరం తలారి మల్లేష్ మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో ఎంతో కీలకమని అన్నారు. కుటుంబ పోషణతో పాటు వ్యాపార ఉద్యోగాల్లో సైతం రాణిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎల్ శ్రీనివాస్, డైరెక్టర్స్ కురువ పాండు, రఘుపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గణేష్ రెడ్డి సిబ్బంది మహేష్, జాంగిర్, కుమార్ గౌడ్, మహేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మగువే జగమంతా....

- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు..
- కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు..
- వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం : మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని,ఇంటా...బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ.... సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమాదేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా..

- ఈనెల 14న పిఠాపురంలో జరిగే ఉత్సవాలను విజయవంతం చేయండి..
- జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మిరియాల రామకృష్ణ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈనెల 14న జనసేన పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత ఊరైన పిఠాపురంలో జనసేన పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరిగే ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ ఆనాడు శ్రీ పవన్ కళ్యాణ్ ఎలాంటి సిద్ధాంతంతో పార్టీని స్థాపించారో నేటికీ కట్టుబడి అదేవిధంగా ఉందని , పార్టీ స్థాపించిన నాటి నుండి తనదైన శైలిలో ప్రజా గలాన్ని వినిపిస్తూ సమస్య పరిష్కారం కోసం ప్రశ్నిస్తూ పరిష్కార మార్గం చూపెట్టడం జరిగిందని ఆనాటి పరిస్థితుల వల్ల ప్రజాక్షేత్రంలో ఓడిపోయిన , వెనకడుగు వేయక విజయం అంటే ఇలా ఉండాలి అని దేశ ప్రజలు తన వైపు చూసేలా జనసేన పార్టీన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు . అవినీతి పరిపాలనకు ఆమడ దూరం ఉంటూ, ఆదర్శ పరిపాలన అందిస్తున్నాడు. అలాంటి నాయకుడు వెనక నేను నడుస్తూ , ప్రజలకు సేవ చేయడం నాకు అదృష్టంగా భావిస్తున్నాను . నాలాంటి నాయకులతో పాటు , ఎందరో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో




దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ , మంచి పరిపాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను . జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ యువత పట్ల అదేవిధంగా తెలంగాణ ప్రజానీకం పట్ల అవసరమైన సందర్భంలో తనకున్న ఇష్టాన్ని వ్యక్తపరుస్తూనే ఉంటారు . పలు సందర్భంలో తెలంగాణరాష్ట్ర ఉద్యమం తణకు స్ఫూర్తిని ఇచ్చిందని తన భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది . తెలంగాణ ప్రాంతంలో వరదలు వచ్చిన సమయంలో కూడా పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా కోటి రూపాయలు విరాళం ప్రకటించి ఇవ్వటం జరిగింది . తెలంగాణ సమస్యలపై తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనిస్తూ జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులకు దిశా నిర్దేశం చేయడం కూడా జరిగింది .

తెలంగాణ ప్రజలకు అందుబాటులో ఉండాలని , ప్రతి సమస్యపై పోరాడాలని , నియోజకవర్గ ఇన్చార్జులను ప్రకటించడమే కాక గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సైతం కొన్ని నియోజకవర్గాలో అతి సామాన్య మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన యువతను ఎమ్మెల్యే అభ్యర్థులను నిలపడం జరిగింది . యువతను ప్రోత్సహించడంలో అధినేత పవన్ కళ్యాణ్ గారికి యువత పట్ల ఉన్న మక్కువ అర్థం అవుతుంది . నాలాంటి యువతను ప్రోత్సహించిన పార్టీ జనసేన పార్టీ అని మిర్యాల రామకృష్ణ తెలియజేశారు . ఆవిర్భావ సభకు ఖమ్మం అసెంబ్లీ జనసేన పార్టీ శ్రేణులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని అధినేత ఇచ్చే సందేశాన్ని నిశితంగా గమనించి ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మిరియాల జగన్మోహన్ , బండారు రామకృష్ణ , ఖమ్మం నగర అధ్యక్షులు మేడాబోయిన కార్తీక్ , ఉపాధ్యక్షులు బానోతు దేవేందర్ , తుడుముత్తం రాజ్ , పుల్లారావు , రమణ , అఖిల్ , రచ్చ నాగరాజు , వంశీ , నాగేశ్వరావు , జనసేన పార్టీ నాయకులు , వీర మహిళ విభాగ అధ్యక్షులు షేక్ హసీనా , విద్యార్థి విభాగ నాయకులు విజయ్ మరియు జన సైనికులు పాల్గొన్నారు .

## ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి కేటాయిస్తున్న జాన్వీకపూర్



రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండిం గ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌ధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటు న్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటి దాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమా నులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ - అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సు ల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

## ఆ విషయంలో ఆలియాభట్ చాలా బెటర్



సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ.ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సిని మాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.



# చిత్రోదయం

## మీ అంచనాలను అందుకోలేనుకుంటే నా సినిమా చూడొద్దు : నాని

నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుద కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు



ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితో పాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచంలోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు" అన్నారు.

# క్రీడోదయం

## నేడు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్

### న్యూజిలాండ్, భారత్ జట్ల మధ్య మ్యాచ్

- చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన భారత్
- టీమిండియాకు 37 ఏళ్ల రికార్డు బ్రేక్ ఛాన్స్
- న్యూజిలాండ్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్న టీమిండియా
- అద్భుతమైన ఫామ్ లో భారత కీలక ఆటగాళ్లు
- విజయాలతో స్వారీ చేస్తున్న ఇండియా



ఛాంపియన్స్ ట్రోఫీలో రుసగా మూడోసారి ఫైనల్‌లోకి అడుగు నేడు దుబాయ్‌లో జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో అజేయ భారత్ బలమైన న్యూజిలాండ్‌తో తలపడనుంది. 8 జట్లు పాల్గొనే ఈ మెగా ఈవెంట్ దాదాపు 8 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కొత్త విజేతను పొందనుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ చేతిలో ఓడిపోయిన భారత్ వరుసగా రెండోసారి టైటిల్ గెలవలేకపోయింది. ఇదిలా ఉండగా, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరుకోవడం భారత్ వరుసగా మూడోసారి, ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా ఇది నిలిచింది. రోహిత్ శర్మ, అతని బృందం ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించగలిగితే, టీం ఇండియా చరిత్ర సృష్టిస్తుంది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఇరుజట్ల మునుపటి మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచింది. వరుసగా 3 విజయాలతో గ్రూప్ ఏలో అగ్రస్థానంలో నిలిచింది. సెమీఫైనల్లో వన్డే ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి భారత్ టైటిల్ మ్యాచ్‌కు చేరుకుంది. మరోవైపు, న్యూజిలాండ్ కరాచీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆతిథ్య పాకిస్థాన్‌పై విజయంతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత, వారు వరుసగా బంగ్లాదేశ్ విజయం, భారత జట్టుపై ఓటమిని ఎదుర్కొంది. సెమీ-ఫైనల్స్‌లో, బ్లాక్‌క్యాప్స్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించి, భారత్‌తో జరిగే టోర్నమెంట్ ఫైనల్‌కు చేరుకుంది.టోర్నమెంట్ విజేత కోసం ప్రపంచం ఎదురు చూస్తోంది. ఐసీసీ నాకౌట్ దశల్లో రెండు జట్ల మధ్య గత రికార్డులు న్యూజిలాండ్‌కు అన్ని ఫార్మాట్లలో స్పష్టమైన ఆధిక్యాన్ని ఇస్తున్నాయి. ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ రికార్డును మనం పరిశీలిస్తే, నాలుగు సార్లు తలపడ్డాయి. ఇందులో బ్లాక్‌క్యాప్స్ మెన్ ఇన్ బ్లూపై 3-1 ఆధిక్యంలో నిలిచింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019, 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్, 2021 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉన్నాయి. భారత జట్టు సాధించిన ఏకైక విజయం ఇటీవలి మ్యాచ్ అయిన 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్‌లో వచ్చింది.2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో క్రిస్ కైర్న్స్ చేసిన మ్యాచ్ విన్నింగ్ సెంచరీతో 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే మ్యాచ్‌లో భారత్‌ను ఓడించడం ద్వారా న్యూజిలాండ్ తొలి ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంది. 2021లో చరిత్రను పునరావృతం చేసింది. ఫైనల్‌లో భారతదేశాన్ని ఓడించి, రెండవ ట్రోఫీని గెలుచుకుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన 119 వన్డే మ్యాచ్‌లలో భారత్ 61 మ్యాచ్‌లలో విజయం సాధించగా, న్యూజిలాండ్ 50 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఒక వన్డే మ్యాచ్ టై కాగా, 7 మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి.రాబోయే టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను ఓడించిన వెంటనే భారత జట్టు చారిత్రాత్మక ఘనతను సాధిస్తుంది. నిజానికి, ఇది భారతదేశానికి మూడవ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ అవుతుంది.

ఈ ఐసీసీ ఈవెంట్‌ను మూడుసార్లు గెలుచుకున్న ప్రపంచంలోనే తొలి జట్టుగా అవతరిస్తుంది. మొదటిసారిగా, భారత జట్టు 2002లో శ్రీలంకతో కలిసి ఉమ్మడి విజేతగా ప్రకటించారు. ఆ తర్వాత, ఎంఎస్ ధోని కెప్టెన్సీలో, భారత జట్టు 2013 లో ట్రోఫీని అందుకుంది. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అత్యంత విజయవంతమైన జట్లు ఆస్ట్రేలియా, భారత్. ఇవి చెరో రెండు టైటిళ్లను గెలుచుకున్నాయి. 1988లో షార్జా కప్ ఫైనల్లో రవిశాస్త్రి నేతృత్వంలోని టీమిండియా 42 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ను ఓడించింది. ఆ తరువాత 2000లో సచిన్, గంగూలీ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించినా కివీస్ చేతిలో ఓటమి తప్పలేదు. 2005లో ముక్కోణపు వన్డే సిరీస్ లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఫైనల్లో కివీస్ చేతిలో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఆపై చివరగా 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లో భారత్ ను ఓడించి కివీస్ టైటిల్ ఎగరేసుకుపోయింది. ఈసారి ఎలాగైనా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ పై విజయం సాధించి మూడున్నర దశాబ్దాల రికార్డును బ్రేక్ చేయాలని ఉవ్విళ్లూరుతోంది. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్ అద్భుతమైన ఫామ్ లో ఉండటం.. బౌలింగ్ లో షమీ, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి వికెట్ల వేట కొనసాగిస్తూ ఫైనల్ ఓటములకు కివీస్ మీద భారత్ ప్రతీకారం తీర్చుకునే ఛాన్స్ ఉంది. అక్షర్ పటేల్, రాహుల్ అవసరమైన పరుగులు చేస్తున్నారు. ఫైనల్లో రోహిత్ కనుక 20 ఓవర్ల వరకు నిలబడితే భారత్‌కు తిరుగుండదు. కాగా పిచ్ స్వభావం కాస్త క్రిటికల్ కావడంతో టాస్ కీలకం కావచ్చు. మ్యాచ్ గడిచే కొద్దీ పిచ్ తీరు మారుతుంటుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ కావడంతో ఛాన్స్ తీసుకునే పరిస్థితి లేదు. అందుకే జట్టులో మార్పులు అవసరమని క్రీడా నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటి వరకూ ఎక్కువ మంది స్పిన్నర్లతో ఆడినట్టు ఈసారి ఆడకపోవచ్చు. మరో పేసర్ కమ్ ఆల్‌రౌండర్ అవసరముంది. అందుకే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇవ్వాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు. రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, మొహమ్మద్ షమితో బౌలింగ్ విభాగం సిద్ధం కావచ్చు.

ఇక బ్యాటింగ్ ఆర్డర్ అలానే ఉండే అవకాశముంది. శుభమన్ గిల్ వరుసగా విఫమౌతుండటం కాస్త ఆందోళన కల్గిస్తోంది. అయితే ఒకసారి ఫామ్‌లో వస్తే అతనికి తిరుగుండదు. అందుకే ఫైనల్‌కు మరో అవకాశం ఇవ్వవచ్చు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ ఎప్పటిలానే అదే ఆర్డర్ కొనసాగిస్తారు. మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్, అక్షట్ పటేల్ ఉండనే ఉంటారు. అంటే కేవలం బౌలింగ్ విభాగంలో ఒక్క మార్పు తప్ప మిగిలింది యధాతథంగా ఉండవచ్చు. అయితే దుబాయ్ పిచ్ స్పిన్ కు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో.. ఫైనల్ లో స్పిన్నర్లే కీలక పాత్ర పోషించే అవకాశముంది. స్పిన్నర్ల విషయంలో భారత్ కు దీటుగా ఉంది న్యూజిలాండ్. కాబట్టి రెండు జట్ల స్పిన్నర్ల మధ్య హెూరాహెూరీ పోటీ ఖాయమనేలా కనిపిస్తోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో నలుగురు స్పిన్నర్లలో బరిలోకి దిగింది టీమిండియా. అనువజ్ఞుడైన ఆల్ రౌండర్ జడేజా, క్రాఫ్టీ ఫింగర్ స్పిన్నర్ అక్షర్ పటేల్, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్‌తో బలంగా ఉంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచులన్నింటిలోనూ ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను గట్టిగానే కట్టడి చేశారు మన స్పిన్నర్లు. అందుకే ఫైనల్ కోసం స్పిన్నే ప్రధాన అస్త్రంగా భారత జట్టు సిద్ధమైంది. రైట్ హ్యాండ్ బ్యాటర్లపై అక్షర్ పటేలా, రవీంద్ర జడేజా ఎక్కువ ప్రభావం చూపించారు. అక్షర్ విషయానికొస్తే 4 మ్యాచ్‌ల్లో 4.51 ఎకానమీతో 5 వికెట్లు దక్కించుకున్నాడు. పవర్ ప్లేలో తన లెఫ్ట్ హ్యాండ్ స్పిన్ తో బాగా ఎఫెక్ట్ చూపించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609